తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 15 ఫిబ్రవరి 2025 | పేజీలు-18

## న్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరణ..



# మంచికి మంచి గా ఉంటే

# బేధాలు లేకుండా సహకరిస్తా




- వ్యతిరేకించి ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు,,,,
- కాంగ్రెస్ పార్టీ దేశానికి రక్ష రాహుల్ గాంధీ ఉదార హృదయుడు,,,,
- ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు దేశం కోసం ప్రాణాలు ఇచ్చారు,,,
- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అన్ని పథకాలను పూర్తి చేస్తాడు,,,,
- సమన్వయం పాటించండి పనులు సజావుగా జరుగుతాయి,,,
- పాత కార్యకర్తలకు నాయకులకు కొత్తగా వచ్చిన నాయకులకు సమాన విలువలు ఉంటాయి,,,,,
- అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళ్లాలి,,
- ఐకమత్యంతో స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తాం,,,,
- మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,,,
- రామాయంపేటలో మాజీ జెడ్పిటిసి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నిజాంపేట మాజీఎంపీపీ తో పాటు పెద్ద ఎత్తున చేరికలు,,,,
- మైనంపల్లి కి గజమాలతో సన్మానం వందల మందితో భారీ ర్యాలీ,,,,,

మంచిగా ఉంటే మంచిగా పని చేస్తానని ఏ పార్టీ ఏ వ్యక్తులకు భేదం లేకుండా అందరికీ సహకారం అందించడం మైనంపల్లి నైజమణి వ్యతిరేకించి వ్యతిరేకంగా అనవసరంగా ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు ఆయన రామాయంపేట నిజాంపేటమండల లా నుండి కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు ఎంపీపీలు సర్పంచులు నాయకులు పార్టీలో చేరికలు సందర్భంగా రామాయంపేట మాజీ జెడ్పిటిసి రాజకీయ చతురుడు సరాపు యాదగిరి ఆధ్వర్యంలో మాజీ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన పెద్ద ర్యాలీ సమావేశానికి ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు

2






## జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని  తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి




యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి అన్నారు. శుక్రవారం సమావేశ మందిరం లో మాదక ద్రవ్యాల  నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు.

## నూతన తాహసీల్దార్‌ను సన్మానించిన రత్నాపూర్ గ్రామస్తులు

**కమాన్ పూర్ :** రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మండల బిజెపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి,కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,మెడగొండ మధుకర్,ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరుశ్రీహరి స్వామి,శ్రీనివాస్,జక్కుల శివ, నార్ల వినోద్,బెజ్జల చిన్న రమేష్,కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం...

### ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

**బద్వేలు :** బద్వేల్ పట్టణంలో అర్బన్ ఎస్సై సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని బద్వేల్ పట్టణంలోని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి పలు ప్రధాన రహదారులలో బైకుల మీద తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు, అనంతరం అర్బన్ ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఎం.వి.ఐ శేఖర్ రావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎం వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈకార్యక్రమంలో బద్వేల్ అర్బన్ రూరల్ పోలీస్ సిబ్బంది మరియు డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యం, పెట్రోల్ బంక్ సిబ్బంది మరియు వివిధ ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యం మరియు మెకానిక్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం

**సంగారెడ్డి జిల్లా :** పటాన్ చెరు మండలం పాటి గ్రామ సమీపంలోని ఓఆర్ఆర్ పై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కొల్లూరు నుండి పటాన్ చెరు వెళ్తుండగా ముందు వెలుతున్న అశోక్ లేలాండ్ ట్రాలీ ని బీఎండబ్ల్యూ కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో కారు లోని వ్యక్తి కి గాయాలు అయ్యాయి. కారు బెలూన్స్ ఓపెన్ అవడం తో ప్రమాదం నుండి వ్యక్తి బయటపడ్డాడు. కారు మాత్రం నుజ్జు నుజ్జు అయింది. ఈ విషయం తెలుసుకున్న బీడీఎల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మంచికి మంచి గా ఉంటే బేధాలు లేకుండా సహకరిస్తా,,,

**ప్రజా జ్యోతి రామాయంపేట ఫిబ్రవరి 14,,,,**




మంచిగా ఉంటే మంచిగా పని చేస్తానని ఏ పార్టీ ఏ వ్యక్తులకు భేదం లేకుండా అందరికీ సహకారం అందించడం మైనంపల్లి నైజమణి వ్యతిరేకించి వ్యతిరేకంగా అనవసరంగా ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు ఆయన రామాయంపేట నిజాంపేటమండల లా నుండి కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు ఎంపీపీలు సర్పంచులు నాయకులు పార్టీలో చేరికలు సందర్భంగా రామాయంపేట మాజీ జెడ్పిటిసి రాజకీయ చతురుడు సరాపు యాదగిరి ఆధ్వర్యంలో మాజీ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన పెద్ద ర్యాలీ సమావేశానికి ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి రక్ష అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారన్నారు రాహుల్ గాంధీ చిన్నప్పటినుండి కూడా తమ నానమ్మ తండ్రి హత్యలను చూస్తూ కూడా నేటి కూడా దేశానికి సేవ చేయడానికి ముందుకు వచ్చారన్నారు సోనియాగాంధీ కావాలంటే ప్రధానమంత్రి అయ్యేదని కానీ పార్టీ బాగోగుల కోసం ఆమె ప్రధానమంత్రి పదవిని వదిలి వేసిందన్న రూ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున జరిగిన సందర్భంగా తెలంగాణ అధికార కాంగ్రెస్ ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ లేవనెత్తిన అందరికీ సమాన గౌరవం గుర్తింపు కావాలన్న విషయంపై హనుమంతరావు స్పందిస్తూ అందరిని గుర్తించడం జరుగుతుందన్నారు ఎవరైనా అందరూ ఒకటే కుటుంబ సభ్యులను గుర్తించాలన్నారు దానిలో బేధాభిప్రాయాలు ఉండవని ఆయన తెలిపారు గత ప్రభుత్వం చేసిన పాపాలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలతో అనుభవిస్తుందన్నారు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో కూడా పూర్తి చేయడం వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు ప్రస్తుతం ఎమ్మెల్సీ 15 కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని నమస్తే అన్న ప్రజలు సహకరిజరుగుతుందన్నారు కానీ సమయ సమయాలను గుర్తించి ప్రభుత్వానికి నాయకులకు కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు వచ్చే స్థానిక ఎన్నికల తో పాటు ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది అన్నారు కానీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంతో పని చేయవలసిన అవసరం ఎంత అయినా ఉందని ఆయన కోరారు టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు మాట్లాడుతూ ఎంతమంది వచ్చినా ఎన్ని పార్టీల నుంచి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలుకుతుందన్నారు ఇప్పటికి కూడా మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో 15 కోట్ల అభివృద్ధి పనులు ఇవ్వడం జరిగిందన్నారు నిజాంపేట్ రామాయంపేటలో పాఠశాలలను మెదక్ రోడ్ మంజూరు చేయడం జరిగిందన్నారు అందరికీ సమాన హక్కులు గౌరవం పార్టీలో ఉండడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అంతకుముందు సాయంత్రం నుండి పెద్ద ఎత్తున నిజాంపేట రామాయంపేట మండలాల నుండి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు మైనంపల్లి హనుమంతరావుకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరించి సమావేశం తీసుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు రమేష్ రెడ్డి దేవ యాదగిరి చిలుక గంగాధర్ నజీరుద్దీన్ కుమార్ సాగర్ వినయ్ సాగర్ మాజీ ఎంపిటిసి నాగులు అమర్సేనారెడ్డి మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పోచమ్మ అశ్విని శ్రీనివాస్ మోత్కూర్ రాజు సుందర్ సింగ్ నిజాంపేట మాజీ ఎంపీపీ సిద్దరాములు దోమకొండ యాదగిరి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ నుండి పార్టీలో చేరిన రెండు మండలాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆదిబట్లలో డీసీసీబీ బ్యాంక్‌కు శంకుస్థాపన

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా ఆదిబట్లలో హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డీసీసీబీ బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 కొట్లా రూపాయలతో నూతన భావనని నిర్మించాబోతున్నామని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలియజేసారు. రైతులకు ఉపయోగపడే విదంగా ఆధునతన అంగుళతో భవనాని నిర్మిస్తామన్నారు. ఆధిభట్లలో ది హైదరాబాద్ కేంద్ర సహకార బ్యాంకు కు శంకుస్థాపన చేయడం సంతోషాదయాకామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి 2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతు రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల యేల్లవేళల అండగా ఉంటుందని అన్నారు. దేశానికి రైతులు వెన్నుముక లాంటి వారని,రైతు లేనిదే రాజ్యం లేదన్నారు.

## ఎల్బీ నగర్‌లో న్యాయవాదుల అందోళన

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా కోర్టులో నిన్న న్యాయమూర్తి పై ఒక నేరస్థుడు చెప్పు విరిసి దాడి చేసిన ఘటనకు నిరసనగా ఈరోజు రంగారెడ్డి జిల్లా కోర్టుముందు న్యాయవాదులు బయటాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, దీనితో ఎల్బీనగర్ దిల్సుఖ్నగర్ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది, రాష్ట్రంలో ప్రభుత్వం మరియు దేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాలు న్యాయవాద రక్షణ చట్టం తెచ్చి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు,న్యాయమూర్తులు నిర్భయంగా తీర్పు చెప్పే విధంగా చేయాలని,జిల్లాలో ఉన్న అన్ని కోర్టులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు న్యాయవాదులు,ఇలాంటి ఘటనలు జరగకుండా న్యాయవాదులు అందరం సంఘటితమై రానున్న రోజుల్లో జరిపే కార్యాచరణ

## పటాన్ చెరు ఫుడ్ యూనిట్స్‌పై అధికారుల దాడులు

**పటాన్ చెరు :** పటాన్ చెరువులోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పై జీహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు జరిపారు. ఇన్స్టా హాట్ ఫుడ్స్, రాజ్ కుమార్ రోలర్ ఫ్లోర్ మిల్స్ లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదని గుర్తించారు. పాడైన మెంతులు, ఆవాలు వాడుతున్నట్లు గుర్తించారు. ప్రాసెసింగ్ యూనిట్ లో బొద్దింకలు, పురుగులు ఉన్నాయని అధికారులు అన్నారు. అపరిశుభ్రంగా ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కుళ్లిపోయిన కూరగాయలు నిర్వాహకులు వాడుతున్నారు. ఫుడ్ ఐటమ్స్ తో పాటు సిమెంట్ ను పక్క పక్కనే స్టోర్ చేస్తున్నారు. ఇన్స్టా హాట్ ఫుడ్స్ ఇండిగో ఎయిర్ లైన్స్ కి ఫుడ్ సప్లై చేస్తున్నారు.

## విజిలెన్స్ కమిటీ మీటింగ్‌లు నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** క్రమం తప్పక విజలెన్స్ కమిటి సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ, డిఆర్డీఓ, మహిళా వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విద్యా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కెజిబివి పాఠశాలల సంక్షేమ శాఖల అధికారులు, పౌర సరఫరాల సంస్థ డిఎం, చౌక ధరల దుకాణాల అధ్యక్షుడు తదితరులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలాల్లో మధ్యాహ్న భోజన నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ అధికారులు మండల ప్రత్యేక అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ

# షబ్ ఎ-బరాత్ అల్లా కృపాను పొందే రాత్రి.

## -నరకాగ్ని నుంచి విముక్తి అందించే రాత్రి



కల్హే ర్. 14. ఫిబ్రవరి. ట(ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజక వర్గం లోని మండల కేంద్రమైన జామే మస్జిద్ కల్హేర్ షాయిమామ్ మొహమ్మద్ అబ్దుల్లాతీఫ్ మౌలానా మాట్లాడుతూ షాబాన్ మాసంలో, అల్లాహ్ (SWT) ఒక రాత్రి అత్యల్ప స్వర్గానికి దిగి వచ్చి తన విశ్వాసులకు వారి పాపాలకు ఉదారంగా దయ చూపిస్తాడు, వారిని నరకాగ్ని నుండి విముక్తి చేస్తాడు మరియు వారి ప్రార్థనలకు సమాధానం ఇస్తాడు. ఇది ముస్లింలు తమ తప్పులకు పశ్చాత్తాపపడే అద్భుతమైన పవిత్ర రాత్రి, కానీ ఇది రంజాన్ ముందు 'మరచిపోయిన నెల'లో వస్తుంది కాబట్టి, ఈ దైవిక రాత్రి కొన్నిసార్లు . అంతంత మాత్ర తెలిసి తెలియక పవిత్రత గురించి మరిచిపోతున్నట్లు కనిపిస్తుంది షబ్ ఇ-బరాత్ గురించి తెలుసుకోవలసినది చాలా ఉంది . ఈ ఉత్కృష్టమైన సమయం యొక్క ధర్మాన్ని మీ అవగాహనను పెంచుకోవడానికి మరియు హైలైట్ చేయడానికి, షబ్ ఇ-బరాత్ గురించి మీరు తెలుసుకోవలసిన ప్రతిదాన్ని మేము ది విరాత్మక విశ్లేషణ అందిస్తున్నాం

### షబ్-బరాత్ అంటే ఏమిటి ?

షబ్-ఎ-బరాత్ అనేది సృష్టికర్త తన అనుచరుల ప్రార్థనలను విని వారి పాపాలకు దయ ప్రసాదించడానికి అత్యున్నత స్థాయి నుండి అత్యున్నత స్థాయి స్వర్గానికి దిగివచ్చే రాత్రి. దీని కారణంగా, దీనిని క్షమాపణ రాత్రి, స్వేచ్ఛా రాత్రి మరియు ప్రాయశ్చిత్త రాత్రి అని కూడా పిలుస్తారు. ఈ సమయంలో, అల్లాహ్ (SWT) తన దయతో సమృ ఉంటాడు, తనను ప్రార్థించేవారి మరియు క్షమాపణ. పాపాలను క్షమాపణగా వదిలివేస్తాడు. నరకానికి వెళ్లాల్సిన ముస్లిం పశ్చాత్తాపంతో కూడిన షబ్ ఎ-బరాత్ ప్రార్థనలు చేయడంఈ సమయంలో, అల్లాహ్ (XSWT) తన దయతో సమృద్ధిగా ఉంటాడు, తనను ప్రార్థించేవారి మరియు క్షమాపణ కోరేవారి పాపాలను వదిలివేస్తాడు. నరకానికి వెళ్లాల్సిన ముస్లింలు పశ్చాత్తాపంతో కూడిన షబ్ ఎ-బరాత్ ప్రార్థనలు చేయడం ద్వారా ఈ పరిస్థితి నుండి విముక్తి పొందవచ్చని నమ్ముతారు, దీనిలో వారు అల్లాహ్ (SWT) ను దయ కోసం అడుగుతారు. ఈ రాత్రి మరే ఇతర రాత్రి కంటే ఎక్కువగా, ఆయన గొప్ప దయను చూపించే అవకాశం ఉంది.

"షాబాన్ నెల మధ్య రాత్రి అయినప్పుడు, ఆ రాత్రి ప్రార్థనలో గడపండి మరియు ఆ రోజు ఉపవాసం ఉండండి. ఎందుకంటే అల్లాహ్ ఆ రాత్రి సూర్యాస్తమయం సమయంలో అట్టడుగు స్వర్గానికి దిగి వచ్చి ఇలా అంటాడు: 'నేను అతనిని క్షమించేలా నన్ను క్షమాపణ అడగేవారు ఎవరూ లేరా? నేను అతనికి సహాయం చేయడానికి నన్ను జీవనోపాధి అడగేవారు ఎవరూ లేరా? నేను అతనికి ఉపశమనం కలిగించడానికి ఇబ్బందుల్లో ఉన్నవారు ఎవరూ లేరా?' మరియు తెల్లవారుజాము వరకు అలాగే ఉంటుంది." [ఇబ్న్ మాజా] షబ్-ఎ-బరాత్ రోజున కేవలం జీవించి ఉన్నవారికి మాత్రమే కరుణ లభించదు, ఎందుకంటే అల్లాహ్ (SWT) కూడా మరణించిన వారిని క్షమిస్తాడు. షబ్-ఎ-బరాత్ రోజున, ప్రతి ముస్లిం, వారు భూమిపై ఉన్నా లేకపోయినా, అల్లాహ్ (SWT) చేత వారి పశ్చాత్తాపాన్ని అంగీకరించే అవకాశం ఉంది. అందుకే చాలా మంది ముస్లింలు షబ్-ఎ-బరాత్ రోజున మరణించిన వారిని స్మరించుకుంటారు, గత సంవత్సరం మరణించిన వారికి నివాళులు అర్పించడానికి మరియు వారికి నివాళులు అర్పించడానికి చేతన ప్రయత్నం చేస్తారు. ముస్లింలు పవిత్రమైన షబ్-ఎ-బరాత్ రాత్రి నాడు, అల్లాహ్ (SWT) భూమిపై ఉన్న ప్రతి జీవి యొక్క భవిష్యత్తును వచ్చే ఏడాది నిర్ణయిస్తాడని నమ్ముతారు. ఈ రాత్రి పశ్చాత్తాపపడి ప్రార్థన చేసేవారు రాబోయే సంవత్సరంలో మంచి ఆశీర్వాదాలను పొందవచ్చు.

### షబ్ ఏ బరత్ ఎప్పుడు ?

షబ్-ఎ-బరాత్ అనేది.షాబాన్ అని పిలువబడే సంవత్సరంలోని ఎనిమిదవ నెల 14వ లేదా 15వ రాత్రి వస్తుంది. అయితే ఇది చంద్రుని దర్శనానికి లోబడి ఉంటుంది. సాంప్రదాయకంగా, రాత్రికి పౌర్ణమి ఉంటుంది, కానీ షాబాన్ ప్రారంభాన్ని సూచించే అమావాస్య ఎప్పుడు కనిపిస్తుందో దాని ద్వారా ఖచ్చితమైన తేదీ నిర్దేశించబడుతుంది.

### షబ్-ఇ-బరాత్ పాటించడం

ఇస్లాంలో షబ్-ఎ-బరాత్ పాటించడానికి అనేక మార్గాలు ఉన్నాయి, ఆచారాలు దేశం నుండి దేశానికి మారుతూ ఉంటాయి. దీనిని ఎక్కువగా ఆసియాలోని ముస్లింలు పాటిస్తారు, అయితే మధ్యప్రాచ్యం మరియు దూర ప్రాంతాలలోని కొన్ని ముస్ షబ్ ఎ-బరాత్ హదీసు ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ (స) షబ్ ఎ-బరాత్ నాడు మదీనాలోని అల్-బాఖీ స్మశానవాటికకు హాజరయ్యారు. అక్కడ ఉన్నప్పుడు, అక్కడ ఖననం చేయబడిన ముస్లింలందరి ఆత్మల కోసం ఆయన ప్రార్థించారు మరియు ఈ కారణంగానే ముస్లింలు తమ ప్రియమైనవారి సమాధులకు హాజరై ఈ రాత్రి వారి క్షమాపణ మరియు వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తారు. ఈ పవిత్ర రాత్రిని స్మరించుకోవడానికి మరొక మార్గం ఏమిటంటే, షబ్-ఎ-బరాత్ దువాను పెంచడం, ఈ సమయంలో ముస్లింలు అల్లాహ్ (SWT)ని తమ కోరికలను తీర్చమని మరియు గత సంవత్సరం వారు చేసిన ఏవైనా తప్పులను క్షమించమని అడుగుతారు. అల్లాహ్ తమ ప్రార్థనలను వింటారనే ఆశతో చాలా మంది ముస్లింలు రాత్రిపూట వీలైనంత ఎక్కువసేపు ప్రార్థన చేయడానికి మరియు ఖురాన్ పఠించడానికి మేల్కొని ఉంటారు. చాలా మంది ముస్లింలు తమ మరణించిన ప్రియమైనవారి క్షమాపణ మరియు శాంతి కోసం ప్రార్థించడానికి కూడా మసీదుకు వెళతారు. పొరుగువారు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు తరచుగా స్వీట్లు మార్చుకుంటారు మరియు పేద ప్రజలకు మంచి పనిగా ఆహారం ఇస్తారు. షాబాన్ అనేది రంజాన్ కు సిద్ధం కావడానికి మరియు అల్లాహ్ (SWT) కు దగ్గరగా ఉండటానికి ఉపవాసం ఉండాలని సిఫార్సు చేయబడిన నెల. ఉపవాసం ద్వారా మీ మనస్సు, శరీరం మరియు ఆత్మను శుద్ధి చేసుకోవడానికి షబ్ ఎ-బరాత్ సరైన సమయం, మరియు ఈ రాత్రి పెరిగిన ఆధ్యాత్మికతతో కలిపి, ఈ రోజు ఉపవాసం సర్వశక్తిమంతుడి నుండి దయ పొందడంపై మీ దృష్టిని బలోపేతం చేయడానికి మంచిది.ఈ సమయంలో మీరు ఉపవాసం ఉండలేకపోతే, సోమవారాలు, గురువారాలు లేదా శుక్రవారాలు లేదా నెలల అవసరంలో ఉన్న అనాథలు ఉన్నవారికి దానధర్మాలు చేయండి షాబాన్ అనేది రంజాన్ నెల కొరకు కు సిద్ధం కావడానికి మరియు అల్లాహ్ (SWT) కు దగ్గరగా ఉండటానికి ఉపవాసం ఉండాలని సిఫార్సు చేయబడిన నెల. ఉపవాసం ద్వారా మీ మనస్సు, శరీరం మరియు ఆత్మను శుద్ధి చేసుకోవడానికి షబ్ ఎ-బరాత్ సరైన సమయం, మరియు ఈ రాత్రి పెరిగిన ఆధ్యాత్మికతతో కలిపి, ఈ రోజు ఉపవాసం సర్వశక్తిమంతుడి నుండి దయ పొందడంపై మీ దృష్టిని బలోపేతం చేయడానికి మంచిది.

ఈ సమయంలో మీరు ఉపవాసం ఉండలేకపోతే, సోమవారాలు, గురువారాలు లేదా శుక్రవారాలు లేదా నెలలో 13, 14 మరియు 15 తేదీలలో వచ్చే ' రోజులలో' ఉపవాసం చేయవచ్చు.

### షబ్ ఈ-బరాత్ ముబారక్ !

ప్రతి ఒక్కరి తరపున, మీకు షబ్-ఎ-బరాత్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము మరియు రాబోయే సంవత్సరానికి అల్లాహ్ (SWT) మీకు మంచి జరగాలని అల్లా తో ఆశిస్తున్నాము.

## న్యాయవాదులు కోర్ట్ విధులు బహిష్కరణ..



కల్హే ర్ 14. ఫిబ్రవరి ప్రజా జ్యోతి.....

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ న్యాయవాదులు విధులను బహిష్కరిస్తూ జరిగిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్య తీసుకోవాలని హెచ్చరిస్తూ పూర్వజిల్లా అయినా రంగారెడ్డి జిల్లా కోర్టులో అడిషనల్ జడ్జిపై జీవిత ఖైదు పడిన నిందితుడు చెప్పు విసిరిన సంఘటన ఖండిస్తూ నారాయణఖేడ్ పట్టణంలో న్యాయవాదులు శుక్రవారం నిరసన ప్రదర్శించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, న్యాయవాదులు భోజిరెడ్డి, సాయిలు, భువనేశ్వరి, సంగమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. న్యావాదులు మాట్లాడుతూ.. జడ్జిపై దాడికి దిగిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -డి.ఎస్.పి పుష్పంన్ కుమార్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్బీనగర్ లోని జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్‌లో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పా టు చేశారు.విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి డి.ఎస్.పి పుష్పంన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు పిల్లలు బాగా చదువుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు విద్యార్థులు బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఐ రామ్ నాయక్ ఏ ఎస్ ఐ రవీందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు అరుణ్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## " శ్రీ వారహి టైలర్స్ షాప్ " ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి )

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఓల్డ్ విలేజ్ లో తాతాజీ సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన " శ్రీ వారహి టైలర్స్ షాప్ " ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ కలిసి ప్రారంభించారు.అనంతరం శ్రీ వారహి టైలర్స్ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించారు

# ప్రేమికుల దినోత్సవం రోజే మా పెళ్ళి రోజు

**మల్లంపేట్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని తపాల్ పూర్ గ్రామానికి చెందిన యస్.నరేష్ (క్యాస్ట్ ఎస్సీ)ఆటో నడుపుతూ జీవనం గడిపే వారు.ఇదే గ్రామానికి చెందిన విజ్ఞేశ్వరి (క్యాస్ట్ బిసి) టెన్త్ క్లాస్ చదివేటప్పుడు పరిచయం ఏర్పడి,రెండు మనసుల కలయిక ఒక్కటై లవ్ గా మారింది.కొన్ని రోజులైన తర్వాత హైదరాబాద్ కు వచ్చి కార్ డ్రైవర్ గా ప్రైవేట్ జాబ్ చేస్తూ ఉండేవారు.ప్రేమికుల దినోత్సవం రోజు అయిన తేది: 14.02.2020 రోజున లింగంపల్లి లో గల ఆర్య సమాజ్ లో ఫ్రెండ్స్ అయిన నరసింహాచారి,వరలక్ష్మి,ఎర్ర రాజేష్,గోపీకృష్ణ,శాలిని,సురేష్ ఆధ్వర్యం లో పెళ్లి జరిపించారు.ప్రస్తుతం దుండిగల్ మున్సిపాలిటీ పరిదిలో గల మల్లంపేట్ లో నివాసం ఉంటున్నారు.వీరిని ప్రజా జ్యోతి ప్రతినిధి మీ ప్రేమ వివాహం ఎలా ఉంది అని అడిగితే ప్రేమించుకోవడం ముఖ్యం కాదు, ఒకరినొకరు అర్థం చేసుకొని,కష్ట సుఖాల్లో జీవితాంతం కలిసి ఉండడం ముఖ్యం అని,ఇదే నిజమైన ప్రేమ అని అన్నారు.మాకు ఇద్దరు పిల్లలు ఒక అమ్మాయి,ఒక అబ్బాయి అన్నారు. మా పెళ్లి అయి 5 సంవత్సరాలు అయింది.ఎంతో అన్యోన్యంగా ఉన్నాం అని అన్నారు.

# ఏసీబీకి పట్టుబడ్డ ఎలక్ట్రికల్ ఏడిఈ సతీష్ కుమార్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి విద్యుత్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. 75 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన ఏ డి ఈ సతీష్ కుమార్. ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కోసం ఏడిఈ సతీష్ కుమార్ 75 వేల రూపాయలు డిమాండ్ చేయగా వినియోగదారుల నుండి ముందే 25 వేల రూపాయలు తీసుకున్నారు. శుక్రవారం రోజు మరో 50 వేల రూపాయలు తీసుకుంటున్న ఏడిఈ సతీష్ కుమార్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు

**-ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి )**



రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిజాస్టర్ రెస్పాన్స్మెంట్ ఫోర్స్ లో శిక్షణ పొందిన అసెజ్ యూనివర్సిటీ వాలంటీర్ స్టూడెంట్స్ గ్రూప్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి )**




దేవుని సంఘము విశ్వవిద్యాలయ స్వచ్ఛంద సమూహంఅసెజ్ భూమి కోలుకునే దినము మరియు ప్రపంచ వ్యాప్త కార్యకలాపములు నిర్వహించుటకు నిర్దేశింపబడెను. అందులో భాగంగా హైదరాబాద్, ఫతుల్లగూడ లోని డర్ఫ్ ట్రైనింగ్ సెంటర్లో అసెజ్ అసెజ్ వాలంటీర్ సభ్యులు 50 మందికి పైగా ఒకరోజు శిక్షణ తీసుకోవడం జరిగింది.ఐఅదే విధంగా ఈ కార్యక్రమంలో బి . సుదర్శన్ రెడ్డి (అసిస్ట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ) పి . దత్తు(ఫైర్ ఆఫీసర్ ) స్వామి (రెస్క్యూ ఇంచార్జ్ ) పాల్గొని సభ్యులకు శిక్షణ ఇవ్వడం అలాగే అసెజ్ ఇన్చార్జి అయిన పీయూష్ పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో సౌత్ కొరియా నుండి వచ్చిన అసెజ్ య్నొక్క యూనివర్సిటీ స్టూడెంట్స్ పాల్గొన్నారు. అందులో భాగంగా యూ న్ స్.డి.జి. స్ యొక్క ప్రొపోజల్ లెటర్ మీద డర్ఫ్ ఇన్చార్జి సంతకం చేయడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా అసెజ్ య్నొక్క కార్యక్రమాలు: అసెజ్ అనునది సౌత్ కొరియాలోని మరియు ప్రపంచవ్యాప్తముగా వాతావరణ మార్పునకు స్పందించుట, నేర నివారణ, సమాజ సేవ మరియు విపత్తు సహాయక చర్యలను చురుకుగా చేపట్టుచున్నది. అంతర్జాతీయ సమాజము కూడా సమ్మిళిత మరియు స్థిరమైన సమాజమును గ్రహించుటకు విశ్వవిద్యాలయ విద్యార్థులు యొక్క ప్రయత్నములను ప్రోత్సహించుటలో కూడా మద్దతిస్తున్నది. అసెజ్ అనునది అంతర్జాతీయ పర్యావరణ బహుమతులుగా లిసెక్రెటరీ-జనరల్ యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ టు కమ్బెట్ డెసెరిఫికేషన్ (యు. ఎన్.సి.సి. డి) బహుమతి, బంగారు పతక యు.ఎస్ అధ్యక్షుని లిస్వచ్ఛంధ సేవ బహుమతి గ్రీన్ యాపిల్ బహుమతి మరియు గ్రీన్ వర్డల్డ్ బహుమతి, లాంటి మొదలగు అంతర్జాతీయ అవార్డుల ను పొందుకోవడం జరిగింది. అసెజ్ యొక్క పునాదియైన దేవుని సంఘము ప్రపంచవ్యాప్తముగా 175 దేశములలో ఉన్న అంతర్జాతీయ సంఘము, మరియు ఈ సంవత్సరము దాని 60వ వార్షికోత్సవమును నమోదు చేసెను.

# కైదమ్మ కుంట చెరువును సుందరశోభితవనం గా తీర్చిదిద్దుతాము

## పిఏసి చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ తో దశ దిశ మారునని, చెరువును సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తాం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సెస్ సెలెక్ట్ మాల్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలొ భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ... కైదమ్మ కుంట చెరువు లో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగినది. ఇట్టి పైప్ లైన్ సరిగ్గా పనులు చేపట్టక నిరుపయోగంగా దేనికి పనికి రాకుండాపోవడంతో ఔట్ లెట్ లో నీరు సక్రమంగా పోవడం లేదు అని ,ఇరిగేషన్ అధికారుల పని తీరు పై తీవ్ర పిఏసి చైర్మన్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.కాలనీ వాసులు ఇట్టి సమస్య ను పిఏసి చైర్మన్ గాంధీ దృష్టికి తీసుకురావడం జరిగినది.అట్టి సమస్య కు శాశ్వత పరిష్కారం గా ఔట్ లెట్ ను సరి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని అధికారులను ఆదేశించడం జరిగినది.చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి గతంలో చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే.అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది,తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా,కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని,చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గారు చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ గారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డి ఈ నళిని, ఏ ఈ పావని, రెవిన్యూ అధికారులు సర్వేయర్ జగదీశ్వర్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దాత్రినాథ్ గౌడ్, పవన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్,మల్లేష్ గౌడ్,ప్రకాష్ గౌడ్,సురేష్ ,సాదిక్, ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, మరియు తదితరులు పాల్గొన్నారు

# తృప్తితో మన:శాంతి



**-మహాత్మ బసవేశ్వరుని బోధనలు మానవాళికి చిరస్మరణీయాలు -**
**జాతీ, మత, కుల, లింగ బేధం లేని ప్రబోధనలు**
**-కాయకమే కైలాసమని నానుడితో ముందుకు**
**-12 శతాబ్దంలోనే వితంతు వివాహాలను ప్రోత్సహించిన మహాత్ముడు**
**-హేరేమట్ డాక్టర్ మహాలింగస్వామి పట్టేదేవరు**

**సంగారెడ్డి , ఫిబ్రవరి 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రతి మనిషికి తృప్తితోనే మన:శాంతి కలుగుతుందని,మహాత్మ బసవేశ్వరుని బోధనలు మానవాళికి చిరస్మరణీయాలని హెరేమట్ బాల్ కి గురూజీ డాక్టర్ మహాలింగస్వామి పట్టేదేవర అన్నారు. జహీరాబాద్ వీరశైవ లింగాయత్ అధ్యక్షులు అశోక్ చెంద్రే మహేంద్ర కాలనీలో గల తన నివాసంలో బసవ జ్యోతి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ మహాలింగస్వామి పాల్గొని జ్యోతివీ ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ మహాలింగ స్వామిజీ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని, ఆయన 12వ శతాబ్దంలోనే ఆయన ప్రవచనాలతో ప్రజలను ఆకట్టుకున్న వైనాన్ని వివరించారు. బసవేశ్వరుడు ఒక మహాత్ముడని కార్యక్రమ కైలాసంగా ముందుకు సాగాలని ప్రతి ఒక్కరికి సూచించారని తెలిపారు. జాతి మత కుల లింగ బేధం లేకుండా బోధనలు చేశారని, ఆయన ప్రతి 12 శతాబ్దంలోని వితంతు వివాహాలు చేయడం, కులాంతర వివాహాలు చేయడం , ధనిక పేద వర్గం లేకుండా అందరికి సమానంగా తన ప్రవచనాలను అందించారన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పైనుంచి జీవితాన్ని సార్ధకటం చేసుకోవాలని సూచించారు. అందుకు మహాత్ములను ఆదర్శనీయంగా తీసుకొని ముందుకు సాగడమే కాకుండా ఆచరణీయంలో కూడా కొనసాగాలన్నారు అప్పుడే మానవాళికి ప్రశాంతత చేకూరుతుందని రాబోయే తరాల వారికి మార్గదర్శకులు అవతారన్నారు.చీఈ సందర్భంగా అశోక్ చంద్రే ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మహేంద్ర కాలనీ అనుబంధ సంస్థ వీరశైవ లింగాయత్ కార్యదర్శి ప్రభాకర్, సమాజ నాయకులు డాక్టర్ వినోద్ కుమార్, శంకర్ పటేల్, అల్లాడి సాయిరాం, శివచంద్ర, ఆదిత్య చంద్ర , సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్, ఎం కిష్టయ్య, గుండప్ప, జగదేవి, మంజుల కౌలాస్, కొంక రాజేశ్వర్, రామప్ప, సంతోష్ కుమార్, గణేష్, అశోక్ రాజ్ , భరతప్ప, అశోక్ బాబు, శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# దానంలో అన్నదానం గొప్పది..

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**నందిగామ, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి)**

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగుర్ గ్రామంలో సాయిబాబా దేవాలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, అనంతరము గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఆవుల శివ శంకర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాని ఆయన ప్రారంభించారు. దేవాలయ అర్చకులు గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ గురజ రావు,మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్,మంకలా శ్రీశైలం,శ్రీకాంత్ రెడ్డి,పబ్బే రవి, రాజు గౌడ్, కిరణ్,,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేట్-బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృష్టం.

**(ప్రజా జ్యోతి దినపత్రిక పేట్-బషీరాబాద్ ఫిబ్రవరి-15).**



పేట్-బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ దత్తాత్రేయ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న జొన్నాడ మోహన్ వయస్సు (26).తండ్రి జొన్నాడ.యాదగిరి.మతిస్థిమితం సరిగ్గా లేకా ఇంట్లోనే ఉంటున్న మోహన్ ఈ నెల ఎనిమిదవ తేదిన సాయంత్రం ఇంట్లో నుండి ఎవ్వరికి చెప్పకుండా వెళ్లడం జరిగిందని.వారం రోజులు గడుస్తున్న ఇంటికి కుమారుడు రాకపోవడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ ఎస్.ఐ.మహేశ్వర్ రెడ్డి.ఎవ్వరికైన ఆచూకి తెలిసై తమకు సమాచారం ఇవ్వలని కొరారు.

# ఘనంగా భారత్ కే అన్‌మోల్ మూడో ఎడిషన్

**-ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**ముషీరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :**

ఈనెల 13న జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పూర్తిగా మహిళలకే అంకితం చేస్తూ భారత్ కే అన్‌మోల్ మూడో ఎడిషన్‌ను తాజ్ డెక్కన్ హోటల్లో ఘనంగా నిర్వహించినట్లు కార్యక్రమ నిర్వాహకులు, భారత్ కే అన్‌మోల్ సహ రూపకర్త, జాతీయ మానవహక్కుల సంఘం(హెచ్ఆర్‌పి) ఛైర్మన్ డా.మహమ్మద్ నిజాముద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైనట్లు తెలిపారు. అయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో ఘన విజయాలు సాధించినవారిని గుర్తించి గౌరవించే భారత్ కే అన్‌మోల్-23లో న్యూఢిల్లీలో ప్రారంభమైందన్నారు. ఈసారి కేవలం మహిళల్లో మాత్రమే విజేతలను గుర్తించి వారిని వెలుగులోకి తీసుకురావడం ద్వారా ఇది మరింత విభిన్నంగా సాగిందన్నారు. ఈ అవార్డులను ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ బహూకరించినట్లు చెప్పారు. విజేతలకు సెల్యూట్ చేయడం, మహిళా వ్యాపారవేత్తలను గౌరవించడానికే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించినట్లు చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, కో-క్రియేటర్ డాక్టర్ వెంకట కె.గంజాం పాల్గొని ప్రసంగించారు.

# హాజిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):**



ఫరూఖ్ నగర్ మండలంలోని హాజీపల్లీ గ్రామంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు 15.00 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు మరియు 15 మరియు 5.00 లక్షల తో మహిళా సమాఖ్య భవనం రిపేర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, ఏఈ గోపాల్, గ్రామ పెద్దలు సింగారం సుదర్శన్, గ్రామ మాజీ సర్పంచ్ జంగమ్మ, మహిళా సంఘాల సభ్యులు స్వాతి,చంద్రకళ సింగారం సరళ , అరుణ, సింగారం రాజమణి ,అఖిల, ఎస్.వాణి, కే.నికిత ,ఎస్.లావణ్య, లావణ్య, ఈ సరస్వతి, ఎస్.మౌనిక ,సంధ్య ,భాగ్యలక్ష్మి,మాంగల్య, రాధా,అఖిల, కాంగ్రెస్ నాయకులుసింగారం రాజు, సదుల బాబు, నవీన్ సదుల రామప్ప,విష్ణు, గ్రామ పెద్దలు మల్లయ్య, చించెట్టి కుమార్, చించెట్టి చెన్నయ్య, శేఖర్, సత్యం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి







**-జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి**

**సంగారెడ్డి , ఫిబ్రవరి 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి అన్నారు. శుక్రవారం %×జజ% లోని సమావేశ మందిరం లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బస్సులు,వాహనాలను తనిఖీ చేయాలని, సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు, కళాశాలల్లో, గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్, సంగారెడ్డి డిఎస్పి సత్తి గౌడ్, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, వైద్య శాఖ, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రైవేటు కళాశాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలి





**-జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**-కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలి**

**-ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కొనుగోలు చేసిన సామాగ్రి కి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలి.**

**-విద్యాశాఖ పై కలెక్టర్ సమీక్ష**

**-పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**-ఇది పరీక్షల సమయం..కష్టపడి చదవాలి... జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి విద్యార్థులకు సూచించిన కలెక్టర్**

**సంగారెడ్డి , ఫిబ్రవరి 14 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్, ఇతర నిధులను పాఠశాలల అవసరాలకి ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి, సంరక్ష కోఆర్డినేటర్లు, డి సి ఈ బి కార్యదర్శి తో విద్యాశాఖ కార్యక్రమాలు పదోతరగతి వార్షిక పరీక్షలు పాఠశాలకు విడుదలైన నిధులు గురించి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలకు విడుదలైన నిధులను ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అవసరాలకు ఖర్చు చేయాలని స్కూల్ గ్రాంటు, స్పోర్ట్స్ గ్రాంటు ఇతర నిధులను వెంటనే ఖర్చుచేసి కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయికి సంబంధించి లెక్కలను రికార్డులను మెయింటైన్ చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించి వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి జీవితంలో కీలకమైనదని పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నందున ప్రతిరోజు అన్ని సబ్జెక్టులు చదువుకునేలా వ్యక్తిగతంగా టైం టేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో మాట్లాడి పాఠశాలకు వచ్చిన నిధులు ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల ఖర్చు వివరాలు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో టైం టేబుల్ ప్రకారం స్నాక్స్ అందించాలని తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సైబరాబాద్ పోలీసు అధికారులకు సేవా పతకాలు ప్రదానం చేసిన



-సిపి అవినాష్ మహంతి



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):

సైబరాబాద్‌లోని గచ్చిబౌలిలో శుక్రవారం గ్రాండ్ రివార్డ్ మేళా జరిగింది,ఇక్కడ పోలీసు సిబ్బంది వారి అసాధారణ సేవ,అంకితభావానికి సత్కరించబడ్డారు. చట్ట అమలుకు అధికారుల అత్యుత్తమ కృషిని గుర్తించేందుకు సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్. స్వయంగా అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, అసాధారణ నైపుణ్యాలు, నిబద్ధత,ప్రజా సేవ పట్ల అంకితభావాన్ని ప్రదర్శించే పోలీసు సిబ్బందిని గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను కమిషనర్ నొక్కి చెప్పారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అధికారుల ప్రయత్నాలను ప్రోత్సహించడానికి మరియు అభినందించడానికి ఏటా సేవా పతకాలతో సత్కరిస్తాయని సిపి హైలైట్ చేశారు. 2024 సంవత్సరానికి, మొత్తం 107 పతకాలను పోలీసు సిబ్బందికి పంపిణీ చేశారు,వీటిలో 2024 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందుకున్న సేవా పతకాలకు 76 కాంస్య పతకాలు, అతి ఉత్కృష్ట సేవా పదక్ (2020 & 2024) కేటగిరీ కింద 4 బంగారు పతకాలు మరియు ఉత్కృష్ట సేవా పదక్ (2020 , 2024) కేటగిరీ కింద 27 వెండి పతకాలు ఉన్నాయి. శాంతిభద్రతలు, ప్రజా భద్రత మరియు నేరాల నివారణలో వారి అంకితభావం, సమగ్రత మరియు ఆదర్శప్రాయమైన సేవకు గుర్తింపుగా వివిధ స్థాయిలకు చెందిన అధికారులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు.ప్రజా సేవకు తమ అంకితభావాన్ని కొనసాగించాలని మరియు భవిష్యత్తులో మరిన్ని గౌరవాలు సాధించడానికి కృషి చేయాలని సీపీ సైబరాబాద్ పోలీసు దళాన్ని కోరారు. ఈ అవార్డులను స్వీకరించడం మనోధైర్యాన్ని పెంచుతుందని,తోటి అధికారులకు ప్రేరణగా పనిచేస్తుందని,ఇతరులు తమ విధుల్లో రాణించడానికి కృషి చేయమని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రజా భద్రత, చట్ట అమలు,సేవా నైపుణ్యాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉందని,అత్యున్నత వృత్తి నైపుణ్య ప్రమాణాలను కాపాడుకోవడానికి అధికారులను ప్రోత్సహించాలని, తద్వారా శాఖకు ప్రతిష్ట మరియు గుర్తింపు తీసుకురావాలని ఆయన నొక్కి చెప్పారు. రివార్డ్ మేళాలో జాయింట్ పోలీస్ కమిషనర్, సైబరాబాద్ ఈవో డబ్బులు డీసీపీ ప్రసాద్, ఎస్ బి సిపి సాయి సైబర్ క్రైమ్స్ డిసిపి శ్రీ బాలా, డిసిపి సంజయ్, ఏడిపిఎస్పి, ఎసిపి లు, ఇన్స్పెక్టర్లు,ఇతర పోలీసు సిబ్బందితో సహా సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# జయ శారీ రోలింగ్ సేవా కేంద్రానికి వ్యాపార సమర్థత అవార్డు

రాజంపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జయ శారీ రోలింగ్ సేవా కేంద్రం నిర్వాహకులు ఉప్పల్వాయి జయ రాజు, వ్యాపార రంగంలో విశేష అభివృద్ధి సాధించి ప్రతిష్ఠాత్మకమైన "వ్యాపార సమర్థత అవార్డు" ను పొందారు. గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణాలకు వ్యాపారాన్ని విస్తరించి, నాణ్యమైన సేవలతో వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొన్నారు. కామారెడ్డి జిల్లా పరిశ్రమల శాఖ ప్రధాన అధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం బృందం సహకారంతో ఇంటి వద్దకే సరఫరా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. హైదరాబాద్‌లో ఘన సన్మానం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అవార్డు ప్రదాన కార్యక్రమంలో, హైబిజ్ వార్తా సంస్థ నిర్వాహకుడు రాజ్ గోపాల్ ఆధ్వర్యంలో, రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యుడు అరికేపూడి గాంధీ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును దక్కించుకున్న ఏకైక సంస్థ జయ శారీ రోలింగ్ సేవా కేంద్రం కావడం విశేషం. కృషికి ఫలితమే ఈ గుర్తింపు సేవలో నాణ్యత, వినియోగదారుల సంతృప్తి మా ప్రధాన లక్ష్యం. ఈ అవార్డు మా కృషికి గుర్తింపు లభించినట్లు భావిస్తున్నాం. భవిష్యత్తులో




మరింత అభివృద్ధి సాధించడానికి ఇది మాకు ఉత్సాహాన్ని ఇస్తోంది, అని నిర్వాహకులు ఉప్పల్వాయి జయ రాజు తెలిపారు. వ్యవసాయ రంగానికి విశిష్ట సేవలు జయ శారీ రోలింగ్ సేవా కేంద్రం, వ్యవసాయ పనులకు అవసరమైన పరికరాలు, ఇనుము రోలింగ్ పనులు వంటి సాంకేతిక సేవలను అందిస్తూ, అనేక మందికి ఉపాధి కల్పిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునిస్తోంది.

# సిఐ రాజేష్ కి శుభాకాంక్షలు తెలిపిన కలికోట శంకర్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా రాజేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్, బాలాజీ నగర్ సెక్టార్ ఎస్ఐ లుగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరావు లకు కూకట్‌పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్ కలిసి వారికి పూల బొకే అందజేసి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరూప గౌడ్, బండి సుధ, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ. జంగీర్, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్, అంజి రెడ్డి, శంకర నాయక్, బాలయ్య,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎస్ఎల్వి బెంగళూరు బేకరీ ప్రారంభోత్సవం




ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి

ఎల్బీనగర్ పరిధిలోని గాయత్రీ నగర్ లో నూతనంగాశుక్రవారం ఎస్ ఎల్ వి బెంగళూరు బేకరీ ని ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా బేకరీ నిర్వాహకులు జె,గోవింద్ మాట్లాడుతూ గాయత్రీ నగర్ జిల్లెలగూడ కార్మిక్ ఘాట్ పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులోఉండి నాణ్యతతో కూడిన బేకరీ ఐటమ్స్ ను ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకే కస్టమర్లకు వినియోగించడం జరుగుతుందన్నారు. కస్టమర్ల బెస్ట్ ను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన మంచి బేకరీ ఉత్పత్తులను అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ, ఎస్టీలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది

-కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ ఆఫీసులో తెలంగాణ గిరిజన సంఘం కూకట్ పల్లి జోనల్ కమిటీ ఆధ్వర్యంలో నేడు ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు కెపిహెచ్బి రమ్య గ్రౌండ్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. కమిటీ సభ్యులతో మాట్లాడుతూ కూకట్ పల్లి, కెపిహెచ్బి, బాలాజీ నగర్ లో నివాసితులుగా ఉంటున్న మీ అందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని శేరి సతీష్ రెడ్డి వారికి మాట ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎస్టీ సామాజిక వర్గం ఎంతో దోహదం చేసిందని కొనియాడారు. మీ అందరికీ రుణపడి ఉంటామని అన్నారు.

# న్యాయవాదిపై దాడి జరగడం పట్ల బార్ అసోసియేషన్ నిరసన



కూకట్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :

రంగారెడ్డి జిల్లా కోర్టు హాలులో న్యాయమూర్తిపై గురువారం జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కోర్టు బార్ సోసియేషన్ ఉపాధ్యక్షులు నటరాజు, ప్రధాన కార్యదర్శి తాంఁడ్ర రమేష్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా, మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, భార్ సోసియేషన్ మాజీ అధ్యక్షులు అర్చన పెల్లి ప్రకాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ ,అఖిలేష్, సీనియర్ న్యాయవాది కేసాని సురేష్ బాబు, శేఖర్ బాబు, హర్షవర్ధన్ తోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# బేతల్ గాస్పల్ చర్చ్ నిరు పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం అభినందనీయం

-విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో ఆసక్తి కనపరచాలి



కూకట్ పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :

విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో ఆసక్తి కనపరచాలనీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ బేతల్ గాస్పల్ చర్చ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. అందులో విజేతలుగా నిలిచినవారికి గురువారం బేతల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ గోపి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వారి చేతుల మీదుగా విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బేతల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ గోపి గతం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. చదువుకునే పిల్లలకు ఉచితంగా ట్యూషన్స్ చెప్తూ, భోజనం పెట్టడం అభినందించే విషయం అని అన్నారు. పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తూ వారి భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తున్న పాస్టర్ గోపి కి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహరాజ్

-నేడు సేవాలాల్ మహారాజ్ జయంతి

-పండగల సేవాలాల్ జయంతి ఉత్సవాలు

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):

.ఈ సృష్టి మీద రోజుకు ఎందరో పుడుతూ ఉంటారు, ఎందరూ గిడుతూ ఉంటారు. అందులో కొందరు మాత్రమే మహనీయులుగా అవతార పురుషులుగా ఆరాధ్యదైవాలు చరిత్ర పుట్టలో నిలిచి, చరిత్రను తిరగరాసి ఆదర్శవంతులుగా సమాజంలో నిలుస్తారు. మరికొంత మంది మాత్రం చరిత్ర సృష్టిస్తారు.. ఆ కోవకు చెందిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్%ౌ%బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాలాల్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు. బంజారాలకు దశ ,దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ జన్మించారని చరిత్రకారులు చెబుతుంటారు. బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా ఆ హింస సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో ఇతర కులాల వారికి కూడా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆదర్శంగా నిలిచారు. మహారాజ్ దేవత మేరామయాడికి సేవకుడిగా ఆమెకే షరతులు విధించి సాధించుకున్న భక్తుడు. బంజారాల ఉన్నతి కోసం ఎంతగానో కృషి చేశారు. తమను హింస పెడుతున్న బ్రిటిష్ వారితో పోరాడి జాతి పునర్నిర్మాణానికి కృషి చేశారు. ఫిబ్రవరి 15న ఆయన జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తోంది. సేవాలాల్ మహారాజ్ అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామపంచాయతీ రాంజీనాయక్ తండాలో భీమానాయక్, ధర్మాణిబాయి దంపతులకు జన్మించారు.భీమానాయక్ కు నలుగురు కుమారులు సేవాలాల్, హప, బాదు, బాణ, సేవాలాల్ మొదటి వారు. పుట్టుకతోనే మహా జ్ఞానిగా ఉన్నారు. చిన్నతనంలోనే సకల విద్యలను అభ్యసించారు. ఎవరికి కష్టం వచ్చినా వారి సమస్యలను పరిష్కరించేవారు. ఒకరోజు మేరామయాడి కలలో దర్శనమిచ్చి సేవాలాల్ ను భగత్ గా మారాలని సూచించింది. తాను మద్యం ముట్టనని, మాంసం తినని రక్తతర్పణ చేయలేననీ, మద్యాన్ని నైవేద్యంగా ఇవ్వడం చేయలేనని సేవాలాల్ చెబుతారు. భక్తితో మాత్రమే పూజించగలనని విన్నవిస్తారు. దీంతో మేరామాయాడి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. సేవాలాల్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతుంది. సేవాలాల్ చిన్న తమ్ముడు బాణాను, ఆంబోతును, గుర్రాలను, 3,755 పశువులను పూర్తిగా నాశనం చేస్తుంది. సేవాలాల్ కు ఒక పూట భోజనం కూడా కరవవుతుంది తన జీవిత కాలంలో ప్రజల శ్రేయస్సును కోరుకుంటూ స్వశక్తితో జీవించే మార్గాన్ని చూపిస్తూ తండా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను పారదొలి సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను, ఆర్థిక అసమానత్వంతో కృంగిపోతున్న సమాజాన్ని రూపుమాపడానికి అనేక సంస్కరణలు ఉద్యమంలాగా చేపట్టి తండా తండా తిరిగి చైతన్యం పరుస్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి తన జీవితాన్ని త్యాగం చేసి సమాజ సేవ కోసం అంకితం చేసిన







మహనీయుడు సేవాలాల్ తన పేరులో ఉన్న సేవాభావాన్ని మాటల్లో చెప్పకుండా తాను అనుకున్న ప్రతి పనిని ఆచరణలో చేస్తూ ప్రజల మనలను పొందారు. దేశవ్యాప్తంగా ప్రజల ఆరాధ్యదైవంగా నేడు కొలువబడుతున్నారు. అందుకే నేడు వారిని ఆదర్శంగా తీసుకొని బంజారా సమాజంలో ఐక్యమత్యంగా ముందుకు సాగుతుంది అని భావించవచ్చు. సేవాలాల్ మహారాజ్ భక్తజనుల ఆరాధ్యదైవంగా దేశవ్యాప్తంగా బంజారా సమాజంలో భగవత్ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక కాంతి వీరుడుగా పూజించబడుతున్న ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆనాడు. సమాజంలో ఆ శాంతి సంక్షోభంతో ఉన్నప్పుడు తన ధర్మ బోధనల ద్వారా జాతిని ధర్మమార్గంలో నడిపించి జాగ్రత్త పరిచి బంజారా సమాజంలో ఆదర్శం ఐక్యమత్యాన్ని చూపించిన బంజారా జాతి యొక్క శక్తిని శాంతిని ఉత్సాహాన్ని ఐక్యమత్యాన్ని పెంపొందించు తపస్వి దైవం సంభూత సంపన్నుడు బంజారా జాతిని దశ దిశా నిర్దేశిస్తు సంరక్షిస్తున్న దైవం శ్రీ భగవాన్ సేవాలాల్ మహారాజ్ గారు బంజారా జాతీలో అతి చిన్న వయసులోనే తన అమూల్యమైన సందేశంతో దశ దిశా నిర్దేశస్తూ సమాజంలో అనేక సామాజిక సంస్కరణలు చేపట్టి నిరంతరం సమాజసేవ వారికి తన జీవితాన్ని త్యాగం చేసి దైవ సన్నిధి చేరుస్తున్నారు. ఆయన మార్గాన్ని ఆదేశిక సూత్రాలను పాటించి పుణ్యాత్ముల అవుదాం మేరామాయాడికే షరతులు.... సేవాలాల్ మేరామాయాడికి కొన్ని షరతులు పెట్టి తను భగత్ గా ఉంటానని మాట ఇస్తాడు. శాఖాహారిగా ఉంటూ మద్యం సేవించబోనని సేవకుడిగా మారుతాడు. మేరామాయాడి అనుగ్రహించి అతని తమ్మున్ని పునరుజ్జీవింజేసి, సంపదను తిరిగి ఇస్తుంది. మేరామాయాడికి సవత్సరానికి ఒక సారి కడవ్, చుర్మో, పిండి వంటలు నైవేద్యం సమర్పిస్తామని, జీవహింసను చేయబోమని చెబుతాడు. సేవాలాల్ తన చివరిదశలో యవాత్మల్ జిల్లా డిగ్రాస్ తాలూకాలోని రాయి అనే తాండలో నివసించారు. తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేసిన సేవాలాల్ 1806 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని బేరర్ అకొలా జిల్లాలకు డిగ్రాస్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో పౌర అనే గ్రామంలో నిర్యాణం చెందారు. ఆయన కుటుంబీకులు రెండు మందిరాలను నిర్మించారు. ఒకటి సేవాలాల్ మహారాజ్ కోసం, మరొకటి మేరామాయాడి కోసం. ఏటా ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా గుత్తి నియోజకవర్గంలో సేవాగఢ్, భోగ్ బండార్ నిర్వహిస్తారు ప్రతి తండాలో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించాలి :లంబాడీల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులు దేవుడిగా కొలిచే సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పండుగల జరుపుకుంటారు.ప్రతి తండాలో భోగ్ భండారో కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ కార్యక్రమాలు చేపట్టాలి. సేవాలాల్ మహారాజ్ ను బంజారా సోదరులందరు ఆదర్శంగా తీసుకోవాలని మిగతా నాయక్,బంజారాలందరూ తమ సంస్కృతిని కాపాడుకుంటూ సేవాలాల్ మహారాజ్ ఆదర్శంగా తీసుకోవాలి. జాతి అభ్యున్నతి కోసం పోరాటం చేసిన ఘనత సేవాలాల్ మహారాజ్ కే దక్కుతుంది.ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరం.



# రాజంపేట మండల సమైక్యంలో బ్యాంకు లింకేజీ విజయోత్సవ సమావేశం

రాజంపేట, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండల సమైక్య ఆధ్వర్యంలో వివోఏల గ్రామసంఘాల అధ్యక్షుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని బ్యాంకు లింకేజీ, శ్రీనిధి లక్ష్యసాధన, భవిష్యత్తు ప్రణాళికలపై విశ్లేషణ జరిగింది. మండలం 100 శాతం బ్యాంకు లింకేజీ లక్ష్యాన్ని పూర్తి చేసి, నిష్కళంకమైన సేవలతో బ్యాంకు ఖాతాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా శూన్య ఎన్‌పీఏ (నిరుపయోగ బాకీలు) ను సాధించడం విశేషంగా ప్రశంసించబడింది. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశానికి హాజరైన జిల్లా ప్రాజెక్ట్ అధికారి రవీందర్ రావు మాట్లాడుతూ, స్వయం సహాయ సంఘాల సమయపాలన, క్రమశిక్షణతోనే ఈ సఫలత సాధించగలిగాం. గ్రామసంఘాలు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని విజయాలు సాధించాలి అని సూచించారు. శ్రీనిధి ప్రాంతీయ నిర్వాహకుడు కిరణ్, మాట్లాడుతూ, "శ్రీనిధి సేవల ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారు. గ్రామసంఘాలు క్రమపద్ధతిలో లెక్కల నిర్వహణ చేస్తూ, బ్యాంకులకు విశ్వసనీయతను రుజువు చేశారు. అని అభినందనలు తెలిపారు. ప్రతిభావంతులకు సన్మానం ఈ విజయానికి కృషి చేసిన ఏరియా ప్రాజెక్ట్ అధికారి సాయిలు, సమైక్య సీసీలు సాయిలు, ాగయ్య, స్వామి, రమేష్, శ్రీనిధి మేనేజర్ సౌజన్యలను సన్మానించి, వారి శ్రమకు గౌరవం తెలిపారు. భవిష్యత్ లక్ష్యాలు మండలంలో మరిన్ని గ్రామసంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, నూతన వృద్ధి అవకాశాలను గుర్తించడం తదితర లక్ష్యాలపై ఈ సమావేశంలో ప్రణాళిక రూపొందించారు. సమైక్య విజయానికి సమిష్టి కృషి సూత్రం (ప్రాజెక్ట్ అధికారి రవీందర్ రావు మాటల్లో) "ఒకటిగా పనిచేస్తే సాధించలేని లక్ష్యం ఉండదు. గ్రామసంఘాల అంకితభావం, బ్యాంకుల సహకారం కలిసి ఈ విజయాన్ని సాధించాయి. ఈ కార్యక్రమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు.



# బస్సు లారీ ఢీ 8 మందికి తీవ్ర గాయాలు





కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.

నిజామాబాద్ నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో 8 మందికి గాయాలైన ఘటన కామారెడ్డి శివారులోని టేక్రియాల్ బైపాస్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు, పోలీసుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ డిపో–1కు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు కామారెడ్డికి 15 మంది ప్రయాణికులతో వస్తోంది. టేక్రియాల్ బ్రిడ్జి కింద రోడ్డు పనులు జరుగుతుండడంతో బైపాస్ బ్రిడ్జి పైనుంచి బస్సు వచ్చి వంతెన ఎండింగ్ వద్ద కామారెడ్డి వైపు యూటర్న్ తీసుకుంటుండగా నిజామాబాద్ నుంచి వస్తున్న లారీ బస్సును ఢీకొంది. ఈ ఘటనలో బస్సు మధ్య భాగం నుజ్జునుజ్జు కాగా డ్రైవర్ రాములుతో సహా 8 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో నాలుగేళ్ల బాలుడు అర్జున్, స్వప్న, విఠల్, దీప్తి, వీరవ్వ, విజయ, ఉమారాణి, డ్రైవర్ రాములు ఉన్నారు. ఇందులో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటి సామాగ్రిని ఇంటి బయట వేసి ఇంటికి తాళం

–ఎస్సీ హాస్టల్లో పనిచేసి రిటైర్డ్ అయినా ప్రభుత్వ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి ఆవేదన

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పలుగడ్డ కాలనీలో నివాసముంటున్న ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ గా పనిచేసి రిటైర్డ్ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి మీడియాతో మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఎస్సీ బాలికల హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు వల్లకాటి నర్సయ్య ఇంట్లో అద్దెకు ఉండడం జరిగిందని అతను బాంబేలో ఉంటాడని అప్పటినుండి ఇప్పటివరకు ప్రతినెల అద్దె కట్టడం జరిగిందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల క్రితం పోగుల రవి అనే వ్యక్తి ఇల్లు కొన్నానని నా ఇంటి సామాగ్రిని ఇంటి బయట వేసి ఇంటికి తాళం వేశారని ఎస్సీ హాస్టల్లో పనిచేసిన ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని పలుగడ్డ కాలనీలో నివాసముంటున్న ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ గా పనిచేసిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తుమ్మగల్ల బాలమణి మీడియాతో మాట్లాడారు 2000 సంవత్సరంలో ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడు వల్లకాటి నర్సయ్య ఇంట్లో అద్దెకు ఉండడం జరిగిందని అతను అప్పటినుండి ఇప్పటివరకు బాంబేలోనే ఉంటున్నాడని, అప్పటినుండి ఇప్పటి వరకు ప్రతినెల అద్దె కట్టడం జరిగిందని తెలిపారు. ఇట్టి విషయం పైన దోమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది, బిక్కనూరు సిఐ ఇద్దరిని పిలుసుకొని మాట్లాడి ఒప్పంద పత్రం రాయించుకున్నారని , నేను ఇల్లు కొంటానని నేను ఉంటున్న ఇంటికి మరమ్మతులు చేసుకోవడం జరిగిందని, మరమ్మత్తుల ఖర్చులు రెండు లక్షల పైగా కావడం జరిగిందని, అట్టి డబ్బులు ఇస్తానని చెప్పి ఇవ్వకుండానే నా ఇంటి సామాగ్రి మొత్తాన్ని ఇంటి బయటపడేసి గత 18 రోజులు అవుతుందని నాకు చాలా బాధనిపిస్తుంది , నేను ఉంటున్న ఇల్లుకు మరమ్మత్తులు చేసిన ఖర్చు డబ్బులు రెండు లక్షల రూపాయలు ఇప్పించగలరని అధికారులను జిల్లా కలెక్టర్ ని వేడుకుంటున్నాను అన్నారు.



# పాముకాటు వల్ల పాడి గేదె మృతి

–ప్రభుత్వ సహాయం కోరిన రైతు



రాజంపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)

రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం పాముకాటుతో పాడి గేదె మృతి చెందిందని రైతు చింతల శ్రీనివాసు ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యవసాయ పొలంలో గేదె మేతమేస్తుండగా పాము కాటేయడంతో అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. ఈ గేదె విలువ సుమారు రూ. 25.000 ఉంటుందని, దానిని నమ్ముకొని జీవిస్తున్న తాను తీవ్రంగా నష్టపోయినట్లు శ్రీనివాసు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబం జీవనాధారం ఈ పాడి గేదెపైనే ఆధారపడి ఉందని, ప్రభుత్వం తనకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పశుసంవర్ధక శాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి, గేదె పాముకాటు వల్లే మృతి చెందిందని ధృవీకరించారు. రైతు మనుగడకు భరోసా అవసరం:ఇలాంటి అనుకోని ఘటనలతో రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ప్రభుత్వం విపత్తు సహాయక నిధుల నుంచి పరిహారం అందించాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# నేడే మెగా రక్తదాన శిబిరం

–రక్తదానం చేసే రక్తదాతలకు షబ్బీర్ ఫౌండేషన్ ద్వారా హెల్మెట్ల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల రోడ్డులో గల క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహమ్మద్ షబ్బీర్ అలీ తన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల కోసం 2023 నుండి రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,రక్తదానం చేసే ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను అందజేయడం జరుగుతుందని,చిన్నారుల ప్రాణాల కోసం ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామంలో సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం

నాగిరెడ్డిపేట్(లింగంపేట్)ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పెద్ద సమస్యగా నిలిచిన డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం లభించింది. మాజీ ఎమ్మెల్యే సురేందర్ సొంత గ్రామమైన నల్లమడుగులో సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని స్థానిక నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తక్షణమే స్పందించి గ్రామంలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించి కాంట్రాక్టర్లతో సమావేశమై పనులు త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. దింతో శుక్రవారం గ్రామంలో డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దింతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు.ధ

## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఇంటికి వచ్చి విందు చేసిన బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.

బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ వైన్ ఓవెన్ మరియు సలహాదారు నళిని రఘురామన్ శుక్రవారం హైదరాబాద్ లోని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఇంటికి వచ్చారు..ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు మరియు జాతీయ,అంతర్జాతీయ విషయాల గురించి చర్చించారు..జుక్కల్ నియోజకవర్గంలో పెట్టుబడులు పెట్టాలని,అంతర్జాతీయ పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పనకు కృషి చేయాలని, అదేవిధంగా జుక్కల్ నియోజకవర్గానికి రావాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కోరగా..గారెత్ వైన్ ఓవెన్ సానుకూలంగా స్పందించారు.అనంతరం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు..

## పెద్దమ్మ గుడిలో దొంగతనం



రామారెడ్డి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండలం సింగరాయి పల్లి గ్రామంలోని పెద్దమ్మ గుడిలో తాళం పగులగొట్టి అమ్మవారి బొట్టు బిళ్ల,తో పాటు హుండీ పగులగొట్టి డబ్బులను గుర్తుతెలియని దొంగలు దొంగలించుకొని వెళ్ళారు. ఎల్లమ్మ దేవాలయం గుడి తలుపులు పగలగొట్టడానికి ప్రయత్నం చేయడం జరుగుతుందని , సింగరాయ పల్లి గ్రామానికి చెందిన సామాగంజి స్వామి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-ఆరోగ్యమిషన్ డీపీవో పద్మజ**

నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి:

వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జాతీయ ఆరోగ్య మిషన్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మజ అన్నారు.శుక్రవారం ఆమె నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యంపై అడిగి తెలుసుకున్నారు. డీపీవో పద్మజ మాట్లాడుతూ ఆస్పత్రికి రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి సృజన్ కు ఆదేశించారు. మండలంలో గల 6 పల్లె దవాఖానలో వ్యాధిగ్రస్థులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అందించేందుకు ఎలాంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే చిన్న పిల్లలు,గర్భిణీ స్త్రీలకు,షుగర్




వ్యాధి గ్రస్థులకు,బీపీ ఉన్నవారికి అందించే సేవలపట్ల అవగాహన కల్పించి చికిత్సలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సృజన్ కుమార్,సూపర్ వైజర్లు సునంద,మానెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు

**-మాజీ జెడ్పీటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి**

రామారెడ్డి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)



కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు శ్రేయోభిలాషులకు కాంగ్రెస్ అధిష్టానం మేరకు నేడు ప్రభుత్వ సలహాదారు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించ నున్నందున, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయాలని, రక్తదానం చేసిన వారికి హెల్మెట్, ధ్రువీకరణ పత్రం అందజేయనున్నారు. హాస్పిటల్లో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నందున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## మహిళా అదృశ్యం

కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.



మాచారెడ్డి మండలం ఇసాయిపేట గ్రామానికి చెందిన దాసరి మమత (26) సంవత్సరాలు కనిపించడం లేదని ఆమె భర్త దాసరి మహిపాల్ ఫిర్యాదు చేసినట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు. శు క్రవారం ఉదయం మచారెడ్డి మండలంలోని ఇస్సాయిపేట గ్రామ బస్టాండ్ వద్ద కామారెడ్డి బస్సు ఎక్కి వెళ్లిపోయిందని తిరిగి ఇంటికి రాలేదని ఆమె భర్త మహిపాల్ ఇచ్చిన దరఖాస్తుల పేర్కొన్నారనీ అన్నారు. మహిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాచారెడ్డి పోలీసులు తెలిపారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు





**-హాజరైన శాసనసభ్యులు సంజీవరెడ్డి**

నారాయణఖేడ్:

మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి . అనంతరం ఎమ్మెల్యే సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించినందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదం నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు . మన నారాయణఖేడ్ లో బంజారా భవన్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు . ఈ కార్యక్రమంలో పాటు శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, దేవిదాస్ మహారాజు, బంజారా సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్, మరియు కారుబారి పూజారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జహీరాబాద్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్






**-డిసెంబర్, జనవరి నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి**

**-సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడి ఎస్ సీడీపీఓ ఆఫీస్ ముందు ధర్నా, వినతి**

**-సోమవారం వరకు వేతనాలు రాకుంటే ఛలో కమిషనరేట్ హైదరాబాద్**

**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్**

జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )

ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు డిసెంబర్, జనవరి నెల జీతాలు ఇప్పటి వరకూ రాకపోవడంతో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ పెద్ద ఎత్తున ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణమే జీతాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ కేవలం జహీరాబాద్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచర్లకు హెల్పర్లకు మాత్రమే బ్యాంకు సమస్య వుందనే కారణంతో వేతనం రావడం లేదని, ఇప్పటివరకు వేతనాలు ఇవ్వక పోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని అన్నారు. సోమవారం వరకు వేతనాలపై క్లారిటీ ఇస్తామని సీడీపీఓ చెప్పారు. అప్పటికీ రాకుంటే ఛలో కమిషనరేట్ (హైదరాబాదు) నిర్వహిస్తామని అన్నారు. అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న బలహీన వర్గాలకు చెందిన మహిళలకు కూడా ఈ రకంగా వేతనాలు ఇవ్వక పోవడం సరైన పద్ధతి కాదని, తక్షణమే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జహీరాబాద్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాగమణి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి సహాయ కార్యదర్శి గౌరమ్మ జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలి





**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి)

విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల సూచించారు. శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని బురుగుపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలోని తరగతి గదులను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకు న్నారు. విద్యార్థులకు గణితం, సైన్సు, ఇంగ్లీషు పాఠాలు బోధించి అందులో వారి సందేహాలను నివృత్తి చేశారు.తరగతి గదిలో విద్యార్థులనుఎక్కాలు ,ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. పదో తరగతి విద్యార్థులు రివిజన్ చేశారా అని అడిగారు.పరీక్షలకు వెళ్లేముందు మూడు నాలుగు సార్లు రివిజన్ చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువులో వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలో(%నా.నా.=.ఔ%) నిష్ణార్థులు కావాలన్నారు. విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో పాసై పాఠశాలకు తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యా యులతో నివృత్తి చేసుకోవాలన్నారు. టీవీ ,ఫోన్, సోషల్




మీడియా లాంటి వాటికి పరీక్షల సమయంలో దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో విద్యార్థు లందరూ జాయిన్ కావాలని విద్యార్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లల పరీక్షల కాలంలో వారికి సహకరించా లన్నారు. బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉత్తమంగాచదువుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి.

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.



మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ఎస్సి ఎస్టి బీసీ మైనారిటీ ముఖ్య సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని అభిమానులకు,కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కామారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ప్రభుత్వ సలహాదారు, మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూన్నందున, అందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక సంఖ్యలో మమ్మద్ అలీ షబ్బీర్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని రక్తదానం చేయాలని, రక్తదానం చేసిన వారికి హెల్మెట్, ధ్రువీకరణ పత్రం అందజేయనున్నారు. హాస్పిటల్లో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నందున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# శిథిలావస్థలో అంగన్వాడీ కేంద్రం



జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం అధికారుల నిర్లక్ష్యం, పట్టింపులేని తనంతో అంగన్వాడీ కేంద్రం శిథిలా వస్థలో కొనసాగుతోంది. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా అవేమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు .మండల పరిధిలోని చీలమామిడి గ్రామంలో 8 సంవత్సరాలుగా ఇదే భవనంలో అంగన్వాడీ సెం టర్ను కొనసాగిస్తున్నారు. ఇటీవల నారాయణ ఖేడ్ ఆంగన్వాడీ భవనంలో పెచ్చులూడి పలు వురు చిన్నారులకు గాయా లయ్యాయి. ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించినా... చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. ప్రమా చాలు జరగక ముందే అధికారులు చర్యలు తీసుకొని సురక్షిత భవనాలకు తరలించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గా ఎర్పుల అశోక్

జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )



నియోజకవర్గ మండల కేంద్ర జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్ గ్రామ వాసుడైనా ఎర్పుల అశోక్ కు రాష్ట్ర బిజెపి పాదాధికారుల కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నిక సందర్బంగా అశోక్ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా బిజెపి కోసం కష్ట పడి,నిరంతరం పార్టీ కోసం కష్ట పడ్డ కార్యకర్తలను తగిన గుర్తింపు లభించిందని నాపై నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్పగించిన పార్టీ కి అహర్నిశలు కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటి పత్రాలు పోగట్టుకున్న వ్యక్తి

కంగ్టి, ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి )

కంగ్టి మండలంలోని బోర్గి గ్రామానికి చెందిన భుతలే అంబిక భర్త సోపాన్ లకు సభందించిన ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకుని గత పదిహేను రోజులక్రితం బైక్ పై కంగ్టికి వస్తుండగా దారిలో పడిపోయినయని గురువారం ప్రజాజ్యోతి విలేకరితో మోరపెట్టుకున్నారు. తన ఇంటికి సంభందించిన పత్రాలు ఎవరికైనా దొరికితే ఈ నంబర్ 9640798711కు సంప్రదించాలని కోరారు. ఈ పత్రాలు ఆచూకీ తెలిపిన వారికీ రూ, 500 లు అందజేస్తానని తెలిపారు.

# పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్,రామాయంపేట మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి నారు. ఆయా శాఖలకు సంబంధించిన వివిధ దశలలో ఉన్న పనులను వాటి పురోగతిని సమీక్షించి సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ రామాయంపేట కమిషనర్ పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశ అభివృద్ధి

**-బిజెపి సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్**



నారాయణఖేడ్:

దేశానికి సుస్థిర పరిపాలన అందించాలంటే కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని బిజెపి సీనియర్ నేత అరుణ్ రాజ్ శేరికార్ అన్నారు. శుక్రవారం సిర్గాపూర్ మండలం లోని ఉజ్జంపాడ్ గ్రామం లో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులు మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరు చూసి ప్రతి ఒక్కరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ , మండల అధ్యక్షులు దశరథ్ , పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కేసులను సత్వరమే పరిష్కరించాలి

**-మెదక్ డిఎస్పి డి ప్రసన్నకుమార్.....**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి



కేసులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదేశించారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందితో మాట్లాడి కేసుల వివరాలు తెలుసుకున్నాడు.. పెండింగ్ కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.. పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా కేసుల వివరాలపై పలు రికార్డులను పరిశీలించి ఆరా తీశారు.. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం.

అల్లాదుర్గం ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం మండలం కాయిదాం పల్లి గ్రామానికి చెందిన ముసిరి గారి మల్లయ్య సీతానగర్ గ్రామ శివారులో శుక్రవారం అనుమానాస్పదంగా మృతదేహం కనిపించడంతో సీతానగర్ గ్రామస్తులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లయ్య ది సాధారణ మృతి కాదని, అతనిని డబ్బులు కోసమే హత్య చేసి సీతానగర్ శివారు వాగు పక్కన పడేసి ఉండవచ్చని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. గురువారం ఉదయం తన ఇంటి నుండి సైకిల్ పై వెళ్లిన మల్లయ్య అల్లాదుర్గం చౌరస్తా సైకిల్ పెట్టి ఆటోలు లో పలు సి సి ఫుటేజి లో రికార్డు అయినట్లు విచారణలో తెలిసింది. . ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు అతని మృతిపై అనుమానంతో క్లూ టీం, జాగిలాల సహాయంతో వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శుక్రవారం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మల్లయ్య మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలపడంతో కొందరిని అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన కాగితంపల్లి మల్లయ్య ఇతరులకు వడ్డీకి డబ్బులు ఇచ్చేవాడని కొందరు డబ్బులు తీసుకుని మల్లయ్యకు మద్యం తాపి హత్య చేసి సీతానగర్ సమీపంలోని వాగులో మల్లయ్య మృతదేహాన్ని పడవేసినట్టు పలువురు ఆరోపణలు ఉన్నాయి. మల్లయ్య గురువారం నుండి రాత్రి వరకు ఎక్కడెక్కడ తిరిగాడు సిసి పుటేజీలు సేకరించి విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. గురువారం రాత్రి మల్లయ్యను ఆటోలో ముగురు వ్యక్తులు ఆటోలో తీసుకెళ్లినట్లు వారిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేస్తున్నారు. మల్లయ్య మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటే మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని కాగితంపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.



# ఉపాధ్యాయురాలికి అండగా పిఆర్ టి యు టిఎస్

బషీరాబాద్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి



అమ్మ ఆదర్శ పాఠశాలో చేయని పనులకు నిధులు ఇవ్వాలని ఉపాధ్యాయురాలికి కాంట్రాక్టర్ వారు ఒత్తిడి తెస్తున్నారని అంశం పైన పిఆర్ టి యు టిఎస్ బషీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా గౌరవాధ్యక్షులు దర్మీది వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎక్మయి (హరిజనవాడ) ను శుక్రవారం రోజు భోజన విరామ సమయంలో సందర్శించి ప్రధానోపా ధ్యాయురాలు సుప్రియ కు మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కవిటిల ద్వారా చేపట్టిన మౌలిక సదుపాయాలైన త్రాగు నీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాటు, మైనరు రిపేర్లు, తరగతి గదుల విద్యుదీకరణ లాంటి పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తే కాంట్రాక్టర్లు మాత్రం ఇంకనూ పనులు అసంపూర్తిగా మిగిల్చి ఏ ఈ ద్వారాఎం బి చేయించుకొని డబ్బులు ఇవ్వాలని బలవంతం చేయగా నిరాకరించిన ప్రధానోపాధ్యాయురాలిని రకరకాల వ్యక్తులతో దుర్భాషలాడిస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న పి ఆర్ టి యు టి ఎస్ సంఘ బాధ్యులు అక్కడికి వెళ్ళి పరిస్థితిని తెలుసుకొని అండగా ఉంటామని హామి ఇచ్చారు. విధి నిర్వహణలో వున్న ఉపాధ్యాయురాలిపై దూషణలతో భయపెడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయని, బడుగు బలహీన నిరుపేద సరస్వతి నిలయాలైన పాఠశాలల్లో రాజకీయలు చేయరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ బషీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవిందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రవికాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ గేడ్, విజయ్ కుమార్, సంఘ బాద్యులు శ్రీనివాస్ గౌడ్, ,ముస్తఫా, గోవర్ధన్ గౌడ్ భీమప్ప, ఎల్లప్ప ,శ్రీనివాస్ సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేట మండలంలో అధ్వానంగా తయారైన రోడ్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం.







**మోమిన్ పేట్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పేట్ మండలం నుంచి వికారాబాద్ వెళ్ళు మార్గంలో కార్తికేయ కంపెనీ వద్ద పూర్తిగా గుంతల మయంగా తయారైన రోడ్డు ఈ రోడ్డు మార్గాన ప్రయాణిస్తున్న వాహనదారులు వాహనదారులకు ఇబ్బందికరంగా రోడ్డు తయారయింది పట్టించుకుని అధికారులు లేక నైట్ పూట వెళ్లే ప్రయాణికులు ప్రాణాలను అరచేతులు పెట్టుకొని వెళ్లడం జరుగుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు రాత్రిపూట ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి అనిరాత్రి పూట అయితే చెప్పనవసరం లేదు కొందరి ప్రాణాలు కోల్పోయారు రోడ్డు బాగు లేనందువలన మెయిన్ రోడ్డు బాగుంది అనుకొని రాత్రిపూట వెళుతున్న ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు ప్రాణం కోల్పోయినప్పటికీ కూడా పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు ఈ ప్రమాదాలకు కారణం అని ప్రయాణికులు చెప్పడం జరిగింది అధికారులు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేయాలని వాహనదారులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు తక్షణమే గుంతలు పడ్డ రోడ్డు బాగు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# పోలేపల్లి ఎల్లమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ , ఎస్పీ





**-పోలేపల్లి ఎల్లమ్మవ్వను దర్శించుకోనున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ::**

**కొడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ :**

పోలేపల్లి ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభం అయ్యో పోలె పల్లి ఎల్లమ్మ దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.dత్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు భక్తులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంచాలి. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా బస్సులు ఏర్పాటు, పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందన్నారు. శుక్రవారం కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం, పోలె పల్లి గ్రామం ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నందున జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆలయ ప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తేదీ 21-2-2025 నాడు రాష్ట్ర ముఖ్య మంత్రి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లో ఏర్పాట్లు చేయాలన్నారు. వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారు నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్ను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులను వేయాలన్నారు. నాలుగు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలనీ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టాలన్నారు. ఆర్చి నుండి దేవాలయం వరకు రోడ్డు లేవలింగ్ పనులు చేపట్టాలని, జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు త్రాగునీరు, మొబైల్ టై లెట్స్ ఏర్పాటు చేయుటకు ప్రణాళిక లు సిద్ధం చేయాలన్నారు. కంట్రోల్ ఏర్పాటు చేయాలనీ, పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, షిఫ్ట్ లవారీగా సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. జాతర నిర్వహిస్తున్న వారం రోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, అనంతరం హెలిప్యాడ్, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎలమ్మ అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సమన్వయ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇ ఓ రాజేందర్ రెడ్డి,, చైర్మన్ జయరాం డి పి ఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, , సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



# సిర్గాపూర్ జడ్పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**సిర్గాపూర్ ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి) :**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల(జడ్పి. హెచ్. ఎస్)లో శుక్రవారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులగా పాత్రలు పోషించి ఉపాధ్యాయ దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉపాధ్యాయుల మాదిరిగానే విద్యార్థులకు వివిధ సబ్జెక్ట్స్ బోధించి పంతుళ్ళ వారసులం అని నిరూపించారు. స్వయం పాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయురాలిగా బి.స్వాతి, కలెక్టర్ గా ప్రవీణ్ కుమార్ రాథోడ్, ఆర్.జే.డీగా ముత్యపు సాక్షి, డిఈవోగా అవిటి శ్రీలత, డివైఈవోగా హాసిని, ఎంఈవోగా మోహన్ జాదవ్, ఉపాధ్యాయులుగా అశోక్, ప్రేమ దాస్, జ్ఞానేశ్వర్, తానాజి రావ్ , అభిలాష్ , కె. వెంకట్, శిరీష, రసజ్ఞ, సుప్రియ, సంగీత, పీడీలుగా ప్రవల్లిక, విజయ సాగర్, పీఈటీలుగా బి.కుమార్, చింటూ, భానుప్రియ ఉపాధ్యాయ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబర్చిన చాత్రోపాధ్యాయులకు బహుమతులు ప్రధానంతో చేశారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలసిన భూమన్న గారి పరశు రాంరెడ్డి

- మార్కెట్ కమిటి అభివృద్ధికి నిధులు మంజూరు కై వినతిపత్రం
- ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తో చర్చించిన మంత్రి
- నిధులు మంజూరు కు మంత్రి హామీ

**పరిగి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**



పరిగి మార్కెట్ కమిటి అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను వారి నివాసంలో శుక్రవారం పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరశు రాంరెడ్డి కలిసి మంత్రి కి వినతి పత్రం అందజేశారు. పరిగి మార్కెట్ యార్డు అభివృద్ధి గురించి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మంత్రి తో చర్చించడం జరిగిందని, మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో పరిగి మార్కెట్ కు కావలిసిన పలు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందని పరిగి మార్కెట్ కమిటి చైర్మన్ బి.పరశు రాంరెడ్డి తెలిపారు. పరిగి మార్కెట్ కమిటీ అభివృదికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చినందుకు పరిగి మార్కెట్ కమిటీ తరపున రైతుల తరుపున మంత్రి కి ఎమ్మెల్యే కు పరశు రాంరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా గంగిశెట్టి విజయకుమార్

**- గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం**




**బొంరాస్ పెట్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్ లో శుక్రవారం రోజు సోషల్ మీడియా ఇన్చార్జర్లు రాష్ట్ర, జిల్లా,తాలూకా,మండల అధ్యక్షులు ఉపాధ్యక్షుల ప్రమాణస్వీకారం అట్టాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు రాష్ట్ర యువజన నాయకులు పాల్గొనటం జరిగింది. వికారాబాద్ జిల్లా బొంరాస్ పెట్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగి శెట్టి విజయ్ కుమార్ పాల్గొనటం జరిగింది. తనంతరం విజయ్ కుమార్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,ఉపాధ్యక్షులు మిట్ట పల్లి వెంకటేష్,అలాగే సీఎం రేవంత్ గారికి,తిరుపతి రెడ్డి గారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ బలోపేతానికి యువత రాజకీయాల్లో రావడానికి తన వంతు ప్రయత్నాలు ఉంటాయని తెలిపారు.

## పుల్వామా అమరులకు నివాళులు



**బొంరాస్ పెట్ ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి:**

బొంరాస్ పెట్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి (భూ లక్ష్మమ్మ) వద్దా శుక్రవారం రోజు సాయంత్రం మండలంలోని యువకులు, రాజకీయ పార్టీల నాయకులు, వృద్ధుడు ఆధ్వర్యంలో దేశ రక్షణ కోసం పనిచేసే సైనికులపై జరిగిన అసంఘటిత ఘటనను గుర్తు చేసుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, మౌనం పాటించి, కొవ్వొత్తులు వెలిగించి అమరులైన 40 మంది భారత జవాన్లకు నివాళులు అర్పించారు.

## బ్లాక్ డే గానిర్వహించిన అగనూరు యువజన సంఘం నాయకులు



**యాలాల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**

వికారాబాద్ జిల్లా యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో వివేకానంద విగ్రహం ముందు అగనూరు గ్రామానికి చెందిన యువజన సంఘం నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు ఆనందు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14వ తేదీన పాకిస్తాన్ ఉగ్రవాదం జరిపిన దాడుల్లో ఇండియన్ ఆర్మీలో చనిపోవడం జరిగింది దీనికి దీటుగా ఇండియన్ ప్రభుత్వం వారం రోజుల్లోనే తగిన సమాధానం చెప్పడం జరిగింది కాబట్టి దీన్ని పురస్కరించుకొని బ్లాక్ డేగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శంకర్ పటేల్ పాండు రమేష్ విజయ్ కుమార్ యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవం







**-అందర్నీ ఆకట్టుకున్న విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు**

**-విద్యార్థులను ప్రయోకులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలి**

**-మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్**

**-తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి**

**తాండూర్ ఫిబ్రవరి 14ప్రజా జ్యోతి:-**

శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు తాంద్ర పట్టణంలోని వినాయక కన్వెన్షన్ ప్రాంగణంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందరికీ అల్లరించాయి. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు. అనంతరం తాండూర్ మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దిన పాఠశాలగా పేరు ప్రఖ్యాతలు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. అలాగే విద్యాశాఖ నిబంధనల మేరకుపాఠశాల ముందుకు వెళుతుందన్నారు. అదేవిదంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చేలాగున విద్యాబోధన ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు విద్యతోపాటు సంస్కృతిక కార్యక్రమాలు( కల్చరల్ యాక్టివిటీస్ )చేయడంతో మానసిక ఆందోళన నుండి విముక్తి పొందుతారన్నారు. విద్యార్థులు వయసు రీత్యా చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు ప్రత్యేకంగ నిఘా పెట్టాలని సూచించారు. తెలియని పప్పిదాలతో మోసపోకుండ అవగానా కల్పించాలని సూచించారు.అనంతరం తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఉండేవని అప్పట్లో తరగతులు కూడ చెట్ల కింద కొనసాగేవని గుర్తు చేశారు . అప్పటితో పోలిస్తే నేటి పరిస్థితులు వేరు చదువుకునేందుకు అనేక సదుపాయాలతో విద్యా సంస్థలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. తల్లిదండ్రులు తమ బిడ్డలను మంచి ప్రయోజకులను చేయాలనే లక్ష్యంతో కలలు కంటారని పేర్కొన్నారు . దానిని నిజం చేయాలనే లక్ష్యంతో విద్యాసంస్థలు పనిచేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను వేధింపులకు గురిచేస్తున్న సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలి



**తొగుట14 (ప్రజా జ్యోతి) :**

మండలం అంగన్వాడి టీచర్లను,హెల్పర్లను వేధింపులకు గురిచేస్తున్న సూపర్వైజర్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తోగుట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ తోగుట మండల కేంద్రంలోని అంగన్వాడి 3వ సెంటర్ లో పని చేస్తున్న హెల్పర్ లక్ష్మికి సూపర్వైజర్ ఆముల్ విచిత్రమైన పద్ధతిలో మెమో జారీ చేసి వేదింపులకు పాల్పడుతున్నదని విమర్శించారు.సెంటర్ లో గ్రోత్ మిషను పైన దుమ్ము పడిందని దీనివల్ల నువ్వు సరైన పని చేయడం లేదని మేమొ జారీ చేయడం ఆశ్చర్యకరంగా ఉందని విమర్శించారు.అంతేకాకుండా అంగన్వాడీ హెల్పర్ లక్ష్మీకీ సంబంధించిన వ్యక్తిగత ఫోనును బలవంతంగా లాక్కొని నువ్వు రోజు ఎవరెవరికి ఫోన్ చేస్తున్నావు నాకు సమాచారం కావాలని అక్రమంగా ఫోన్ నుండి వ్యక్తిగత స్వేచ్ఛను హరించడం ఇది పూర్తిగా చట్టా విరుద్ధమని,వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని విమర్శించారు.వ్యక్తిగత స్వేచ్ఛను హరించిన సూపర్వైజర్ పై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో కూడా కక్ష సాధింపుతో మరోకరికి కూడా ఇదే పద్ధతిలో మెమో జారీ చేసి వేధింపులక పాల్పడిందని మండిపడ్డారు. సూపర్ వైజర్ కు ఇది అలవాటుగా మారుతుందని విమర్శించారు.గతంలో మరియు నిన్న మీరు ఇచ్చిన మేమొలను సిఐటియూ గా ఓపికతో, సహనంతో పరిష్కారం చేస్తున్నామని మా సహనాన్ని ఐసిడిఎస్ అధికారులు పరీక్షించాలనుకుంటే ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.హెల్పర్ లక్ష్మీని బెదిరిస్తూ అంగన్వాడి సెంటర్ లోకి కూరగాయలు,సబ్బులు ఇతర వస్తువులను నువ్వు కూడా కొనుగోలు చేయాలని బెదిరించడం హేయమైన చర్య అన్నారు.గతంలో కూడ సూపర్ వైజర్ తన భర్తతో టీచర్లను బెదిరించిన సందర్భాలు కూడా ఉన్నాయని ఈ విధంగా వ్యక్తిగత కక్షలతో సూపర్వైజర్ పని విధానం పూర్తిగా ఐసిడిఎస్ కు విరుద్ధంగా ఉందని మండిపడ్డారు.ఇలాంటి సూపర్ వైజర్ వలన ఐసిడిఎస్ కు అన్యాయం జరుగుతుందని విమర్శించారు.ఐసిడిఎస్ అనేది బడుగు బలహీన వర్గాల ప్రజల పౌష్టికార అభివృద్ధి మాత శిశు మరణాల తగ్గింపు కోసం చైతన్యం చేయాల్సిన సూపర్వైజర్ మేమోలతో అంగన్ వాడీలో అనైక్యతను సృష్టిస్తూ బెదిరింపులకు పాల్పడుతుందని ఈ బెదిరింపులను వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. ఆయా లక్ష్మికి మంజూరు చేసిన మెమోను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రాజెక్టు స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధపడతామని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సతీష్,స్వామి తదితరులు పాల్గొన్నారు

# రైతు భీమా ను కూలీల కు వర్తింప చేయాలి

**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

రాయపోల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి



రైతులకు అమలు చేస్తున్న రైతు భీమా పథకాన్ని కూలీ కుటుంబాలకు వర్తింప చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. అప్పుల బాధ లతో ఆత్మహత్య చేసుకున్నగజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన దళితులైన బండారి మల్లయ్య,కొడుకు రవిందర్ ల కుటుంబాన్ని డిబిఎఫ్ నేతలు శంకర్,దాసరి ఎగొండ స్వామిలు పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ ,దాసరి ఎగొండ స్వామి లు మాట్లాడుతూ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో తండ్రి కొడుకులు ఆత్మ హత్య చెసుకొవడం బాధకరమన్నారు.కూలీ కుటుంబాలకు రైతు భీమా పథకాన్ని వర్తింప చేయాలన్నారు.కూలీ కుటుంబాలకు బీమా సౌకర్యం లేకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారన్నారు.ప్రభుత్వం స్పందించి దళిత కూలీ కుటుంబాలను అదుకొవాలన్నారు. తండ్రి మల్లయ్య చనిపొయి మూడు నెలల అవుతున్న రైతు భీమా పథకం మంజూరు లో వ్యవసాయ ,ఎల్.ఐ.సి ,పోలీసు అధికారులు నిర్లక్ష్యం విడనాడి వెంటనే మంజూరు చేయాలన్నారు. పోలీసులు వెంటనే పైనల్ రిపోర్ట్ ను వెంటనే అందించాలన్నారు. మృతుల బార్య లు సుశీల,అనిత లకు వితంతు పెన్షన్ లను మంజూరు చేయాలన్నారు. మృతుడు రవిందర్ ముగ్గురు కుమార్తెలైన స్నేహ,లౌక్య,రుషిక ల ఉన్నత చదువుల బాధ్యతను ప్రభుత్వం చెపట్టాలన్నారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బి.ఎస్) పథకం కింద ఆర్థిక సహాయం అందించాలన్నారు.

# రామకోటి సంస్థకు 250కిలోల గోటి తలంబ్రాలు (ఓడ్లు) అందజేత

**-భద్రాచలంలో మరోసారి రామకోటి రామరాజుకు ఘన సన్మానం**

**-తెలంగాణ రాష్ట్రం నుండి గజ్వేల్ లోని రామకోటి సంస్థకు అరుదైన గౌరవం**

**-26 సంవత్సరాల రామభక్తికి మూడోసారి చోటు ఇచ్చామన్న**

**-భద్రాచల దేవస్థానం ఏఈవో శ్రావణ్ కుమార్**

రాయపోల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి



భద్రాచలంలో శ్రీరామనవమిన సీతారాముల కళ్యాణంలో గోటితో ఒలిచిన తలంబ్రాలు వాడడం ఆనవాయితీ. ఈ గోటి తలంబ్రాల దీక్షల్లో పాల్గొనేందుకు కొన్ని ధార్మిక సేవా సంస్థలకు చోటు కల్పించారు. అందులో తెలంగాణ రాష్ట్రం నుండి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు ముచ్చటగా మూడోసారి చోటు దొరికింది. 250కిలోల గోటి తలంబ్రాలకు (ఓడ్లకు) శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపి రామకోటి రామరాజును దేవస్థానంలో ఘనంగా సన్మానించి ఓడ్లను అందజేశారు భద్రాచల దేవస్థానం ఏఈవో శ్రావణ్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 26 సంవత్సరాలనుండి చేస్తున్న నిర్విరామ కృషి, పట్టుదల అమోఘం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన తిరిగి లక్షల మంది భక్తులచే రామనామ స్మరణ చేయించి ఒలిపించి భక్తితో కళ్యాణానికి గత 2సార్లు అందించారని తెలిపారు. గోటి తలంబ్రాలు అందజేసే బృహత్తర కార్యక్రమం చేపట్టి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని రామనామమే శాశ్వతమని రామనామాన్ని లిఖింపజేస్తూ ప్రజలను భక్తిమార్గం వైపు పయనించే విధంగా ప్రయాణం సాగిస్తున్న రామకోటి రామరాజును ఆనాడే మరో భక్త రామదాసుగా కీర్తించమన్నారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచలం ఆలయం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గోటి తలంబ్రాలు కార్యక్రమంలో మమ్మలని భాగస్వాములు చేయడం సంతోషంగా ఉందని మా గజ్వేల్ ప్రాంత భక్తుల కోరిక మేరకు 250 కిలోల వడ్లు తీసుకు వెళ్లడం జరుగుతుందని త్వరలోనే కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

చిన్నకోడూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):



మండల పరిధి కిష్టాపూర్ గ్రామంలోని క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక శ్రమతో ఆరోగ్యంగా ఉంటామని చిన్న కోడూరు మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు అరుకాల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శుక్రవారం కిష్టాపూర్ గ్రామానికి చెందిన యువకులకు గ్రామ వాలీబాల్ టీం కు టీ షర్ట్స్ తన సొంత ఖర్చులతో ఇప్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువకుడు క్రీడా పోటీల్లో పాల్గొని క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. తమ వంతుగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామ యువకులు ఐక్యమత్యంగా ఉండి గ్రామ అభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామ వాలీబాల్ టీం సభ్యులు శ్రీకాంత్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ గెలిపిస్తే శాసన మండలిలో ప్రజల పక్షాన ప్రభుత్వంపై పోరాడుతా

**-ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మంద జ్యోతి**

సిద్దిపేట ప్రజాజ్యోతి :

శాసనమండలిలో ప్రజల పక్షమై గొంతు విప్పి ప్రభుత్వంపై పోరాడుతానని ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మంద జ్యోతి అన్నారు. ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మంద జ్యోతిని గెలిపించాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మంద జ్యోతి డిఎస్ పి జిల్లా అధ్యక్షులు సదన్ మహారాజ్ తో కలిసి సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ప్రతి సారి ఎన్నికల సమయంలో అగ్రకులాల అభ్యర్థులకు టికెట్లు ఇచ్చి మళ్లీ ప్రజల్ని మభ్యపెట్టడం కోసం కులగణన అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే మీరు చేసిన కుల గణన ప్రకారం 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఉన్నారని తేలిందన్నారు. ఈ రాష్ట్రంలో.. మరి మీకు ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో ఏ ఒక్క బీసీ గాని ఎస్సీ, ఎస్టీ గాని కనబడలేదా? ఈ పార్టీలు బిసి, ఎస్సి ,ఎస్టి లను మోసం చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ధర్మసమాజ్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పోటీ కోటీశ్వరుల కి సామాన్యులైన మంద జ్యోతి కి జరుగుతున్న ఎన్నిక కాబట్టి వేల కోట్ల అధిపతులని మట్టిగరిపించి నన్ను శాసనమండలికి ఎంపిక చేస్తే పట్టభద్రుల నిరుద్యోగ సమస్య, విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అనే అంశాల మీద శాసనమండలిలో ప్రజల పక్షమై గొంతు విప్పి ప్రభుత్వంపై పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రవిబాబు, జిల్లా నాయకులు బుగ్గ రాజు ప్రసన్న, ఎల్లన్న, సతీష్, అనిల్, డీఎస్ యూ జిల్లా నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం



చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీరామ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు వైరల్, ఫీవర్, జలుబు, దగ్గు, ఆస్తిమ, మలేరియా ,టైఫాయిడ్, అల్సర్, వంటి వాటికి చికిత్స నిర్వహించి విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, డాక్టర్ నాగమణి, డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చేర్యాల సీఐ



**చేర్యాల ప్రజాజ్యోతి :**
దానంపల్లి గ్రామానికి చెందిన బండి కనకయ్య శుక్రవారం తన పని నిమిత్తం చేర్యాలకి రాగా పోలీస్ స్టేషన్ ఎదురుగా రెండు బైక్ లు ఢీకొనడంతో కనుకయ్యకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శీను గాయపడిన వ్యక్తిని హుటాహుటిన ఆటోను ఆపి అందులో ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నరు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**చేర్యాల ప్రజాజ్యోతి :**
పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు రూ.73000 వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చేర్యాల మండలం మాజీ ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, చేర్యాల మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ . ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు గర్నపల్లి చంద్రం, ఆరేపల్లి లక్ష్మయ్య పెంబర్ల రాజశేఖర్, పోరెడ్డి నవీన్ కుమార్, మేడబోయిన కుమార్, కొక్కొండ రవికుమార్, పోలోజు రాజబాబు ,కొక్కొండ వినోద్ కుమార్ పాల్గొన్నారు

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

-బియ్యాన్ని స్వాదీనం చేసుకుంటున్న దృశ్యం



**రాయపోల్/ దౌల్తాబాద్ ఫిబ్రవరి14( ప్రజా జ్యోతి):**
దౌల్తాబాద్ మండల పరిధిలోని శేరిపల్లి బందారం లో ఇంట్లో నిల్వ ఉంచిన ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం టాస్క్ ఫోర్స్,పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన జోడు భిక్షపతి అనే వ్యక్తి రేషన్ బియ్యం సేకరించి తన ఇంట్లో నిల్వ ఉంచగా టాస్క్ ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. 17సంచుల్లో 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నారు. జోడు బిక్షపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన,రవాణా చేసిన,ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పుల్వామా దాడి భారత ప్రజలు మరువలేనిది!

**చిన్నకోడూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**
పుల్వామా లో జరిగిన దాడి భారతదేశం మర్చిపోలేని దాని. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కముని శ్రీనివాస్.అమర జవాన్లకు శుక్రవారం రోజు మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం కంటి నిండ నిద్రపోతుంది అంటే అందుకు జవాన్ల ప్రాణ త్యాగ ఫలితమేనని ప్రాణాలను పనంగా పెట్టి భారతదేశాన్ని కాపాడుతున్న సైనికులను ఉగ్రవాదులు మాటు కాచి విధుల నిమిత్తమై వాహనంలో ప్రయాణిస్తున్న భారత జవాన్ల పైన బాంబులు వేయడం వల్ల పుల్వామాలో జవాన్లు వీరత్వం పొందారని ఒక్క జవాన్ మరణిస్తే లక్షల జవాన్లు పుట్టుకొస్తారని అది తెలువక భారతదేశాన్ని ఆక్రమించాలనే దుర్బుద్ధితో కొన్ని దేశాలు కుయుక్తులు పన్నుతూ ఉగ్రవాదుల ముసుగులో దాడులు చేస్తున్నారని దమ్ము లేని ఉగ్రవాదులు చాటుమాటున జవాన్లపై విరుచుకుపడుతున్నారని ఐనా కూడా భారత జవాన్లు ఎక్కడ కూడా తగ్గకుండా మారు జవాబు ఇస్తున్నప్పటికీ కొన్నిచోట్ల ఉగ్ర దాడి జరుగుతుందని అలాంటి కపట దాడుల వలన మా జవాన్లు మరణిస్తున్నారని. మరణించిన జవాన్లకు ఇదే మా నివాళి అని అదేవిధంగా హమారా జవాన్లను కన్నా తల్లిదండ్రులకు మా




పాదాభివందనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ బొడిగె సదానందం,కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఇట్టబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుజ్జ రాజు, భట్టు లింగం, కుంట వినయ్ రెడ్డి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, బైండ్ల సుధాకర్, పంపరి కనకయ్య, సాదక్, పడిగే లింగం, తడకమడ్ల శ్రీకాంత్, భాను తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు

**-చట్టబద్ధత కల్పించాలనే నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బీసీ ఐక్యవేదిక హుస్నాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీలకు సామాజిక న్యాయం జరిగేలా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలుకు సహకరించిన బిసిసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీలకు న్యాయం చేసే దిశగా తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి అసెంబ్లీ సమావేశంలో బీసీ కులగనన బిల్లుకు




ఆమోదం తెలపడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లో బీసీలకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని అన్నారు. రిజర్వేషన్లకు సంబంధించి మార్చి నెలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా ఓబీసీలకు చట్టబద్ధత కల్పించే విషయంలో సహకరించాలని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించి ఒకే బిల్లుగా నిర్ణయం తీసుకోవడం చరిత్రలో నిలుస్తుందని అన్నారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి అవకాశం కల్పించడం మంచి నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, బీసీ ఐక్యవేదిక హుస్నాబాద్ నియోజకవర్గం బాధ్యులు మార్క అనిల్ గౌడ్, బీసీ నాయకులు జంగపల్లి ఐలయ్య, బుర్ర పరశురాం గౌడ్, ముంజ శ్రీనివాస్ గౌడ్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, మార్కరాజు, బొడిగె పరశురాములు గౌడ్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, పూదరి శ్రీనివాస్, గాజుల భగవాన్, నాంపల్లి సమ్మయ్య, ముంజ నారాయణ, పూదరి వరప్రసాద్, బత్తిని సాయిలు, జనగోని శ్రీనివాస్, పోతుగంటి బాలయ్య, బైకాని శ్రీనివాస్ యాదవ్, లింగాల సారయ్య, పోలోజు రవీందర్, కేశవేణి రమేష్, దాసరి శంకర్, మంద సతీష్, దేవేందర్, బొమ్మగాని సదానందం, గొల్లపల్లి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమాన్ని తప్పని సరిగా నిర్వహించాలని

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14**
శుక్రవారం రోజున స్థానిక కళాభారతి ముందుగల మొక్కలకు నీటిని పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతీ శుక్రవారం మొక్కలకు నీటిని పొయాలని, ముఖ్యంగా ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాటిన మొక్కలు, చెట్లకు నీటిని పోయాలనీ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పార్క్ లు, మీడియన్, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు వాటరింగ్ చేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల సమయంలో భయం వీడి ప్రణాళికతో చదవాలి





**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

పరీక్షల సమయంలో భయం వీడనాడి ఏకాగ్రతతో చదివితే పరీక్షలను సులభంగా రాయవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం విద్యార్థులకు సూచించారు. జిల్లా సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సుఖ జీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాల పదో తరగతి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై నిర్వహించిన ప్రేరణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని, ఉపాధ్యాయులు బోధించిన ప్రతీ అంశాన్ని శ్రద్ధగా అర్థం చేసుకుని ప్రశాంతగా పరీక్షలు రాయాలన్నారు. పదో తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థుల్లో భయాన్ని తొలగించడానికే ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అనవసరమైన ఆలోచనలు చేయకుండా ఏకాగ్రతతో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. భయంతో రాయడం వల్ల మార్కులు తక్కువగా వస్తాయని, భయం వీడి పరీక్షలు రాస్తే మంచి మార్కులు వస్తాయని తెలిపారు. విద్యార్థులు కష్టాన్ని ఇష్టంగా భావించి, కాలాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో చదివి అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు. సైకాలజిస్ట్ లక్ష్మణ్, వివిధ సబ్జెక్టుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించడానికి పాటించాల్సిన మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిం అలీ అప్సర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, సహాయ అధికారులు శ్రీరామ్, శ్రీకర్ రెడ్డి, పాండు నాయక్, ఆయా సంక్షేమ శాఖల హాస్టల్ వార్డెన్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వటువర్లపల్లి గ్రామ పునరావాసానికై ప్రణాళిక చర్యలు

**-వటవర్లపల్లి గ్రామ పునరావాసాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దాలి**

**-నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**




అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా నుండి వటవర్లపల్లి గ్రామం తరలింపుపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని శుక్రవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. నల్లమల్ల ప్రాంతంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వుప్రాంతాల్లోని వటువర్లపల్లి గ్రామ తరలింపు ప్రక్రియకు ఎలాంటి ఒత్తిడి లేకుండా గ్రామ సభలో తీర్మానించి, సుముఖతం వ్యక్తం చేసిన 671 కుటుంబాల పునరావాసాన్ని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం , జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ లోతో కలిసి అమ్రాబాద్ కోర్ ఏరియాలో నివసించే వటువర్లపల్లి గ్రామవాసుల కోసం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...... అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతం నుంచి స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు ముందుకొచ్చి ప్రతిపాదించిన వట్టువర్లపల్లి గ్రామ పునరావాసం గ్రామసభ, జిల్లాస్థాయి కమిటీ సమావేశాల్లో ప్రజల స్వచ్ఛందంగా తమ సమ్మతిని తెలియజేశారని వివరించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వటవర్లపల్లి గ్రామంలో 671 కుటుంబాలను గుర్తించగా.. అందులో 311 కుటుంబాలు రూ.15 లక్షల పరిహారం తీసుకోనున్నట్లు వారు గ్రామసభలో వెల్లడించారని, మిగిలిన 360 కుటుంబాలకు బాకారం సమీపంలో ఒక్కో కుటుంబానికి 220 గజాల ఇంటి నిర్మాణానికి స్థల కేటాయింపుతో పాటు వ్యవసాయ జీవనోపాధికి ప్రతి కుటుంబానికి 2 ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటి స్థలం కోసం కేటాయించిన ప్రాంత అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరావాసం కోసం కేటాయించిన ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అడవిలో ప్రజల సంచారాన్ని తగ్గించేందుకు టైగర్ రిజర్వ్ ప్రాంతానికి ముప్పుగా మారకుండా పునరావాసం చేపట్టినట్లు, రక్షిత అటవీ ప్రాంతాలు, పులుల ఆవాసాలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అడవుల్లో జనసంచారం, పెంపుడు జంతువుల ద్వారా తలెత్తే సమస్యలను తగ్గించటమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వటవర్లపల్లి గ్రామంలోని రెవిన్యూ భూమిని, ఆస్తుల వివరాలను లెక్కించాలని అధికారులను ఆదేశించారు. వటవర్లపల్లి గ్రామంలోని పునరావాసం కొరకు నుండి 773 దరఖాస్తులు వచ్చాయని వివిధ కారణాలతో 102 కుటుంబాలను అనర్హులుగా గుర్తించినట్లు, 671 కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు, 311 కుటుంబాలు రూ.15 లక్షల పరిహారం తీసుకోవాలని నిర్ణయించగా. మిగిలిన 360 కుటుంబాలకు బాచారం సమీపంలో అటవీ భూమిని పునరావాసం కొరకు సిద్ధం చేసినట్లు, ప్రతి కుటుంబానికి 220 గజాల ఇంటి స్థలంతో పాటు 2 ఎకరాల వ్యవసాయ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు. అంతకన్నా ముందు వటువర్లపల్లి వాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు పనులపై గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసి పునరావాసనికి తరలి వెళ్లేందుకు అంగీకరించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతపై అవగాహన




**అలంపూర్, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి) :**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో రోడ్డు భద్రతపై వాహనదారులకు పోలీసులు శుక్రవారం అవగాహన కల్పించారు. అలంపూర్ నుండి తుంగభద్ర నదిపై ర్యాలంపాడు వైపు వెళ్లే వాహనదారులతో పోలీసులు కానిస్టేబుల్స్ మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. ఆన్ లైన్ మోసాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులకు అవగాహన కల్పించిన వారిలో కానిస్టేబుల్స్ ఆంజనేయులు, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి**



విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం తిమ్మాజిపేట మండలం నేరెళ్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 53 లక్షలతో నూతనంగా నిర్మించిన అధనపు తరగతి గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో శ్రద్ధగా చదివి పాఠశాలకు,తల్లిదండ్రులకు,పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలాని అన్నారు.విద్యార్థుల కోసం తరగతి గదులలో కూచుకుళ్ల ఫౌండేషన్ ద్వారా అన్నీ తరగతులలో బోర్డులను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు,వెంకటరామిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాధవ్,హర్షవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వివేక్ రెడ్డి, జమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ బస్ స్టాండ్ ఎదురుగా గల లలిత సహస్రనామ సేవా సమితి ఆధ్వర్యంలో 12 వార్షిక శ్రీశైలం పాదచార శివ స్వాములకు ఈ నెల 15 శనివారం నుండి 25 వ, తేది వరకు అన్నప్రసాద,పండ్లు ఫలహార పంపిణీ నిర్వహించనున్నట్లు లలిత సహస్రనామ సేవా సమితి అధ్యక్షురాలు కొత్త రేవతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎగత 11 సంవత్సరాలుగా శివ స్వాములకు అన్న ప్రసాద పంపిణీ సేవలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివదీక్ష లో ఉన్న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర ప్రాంతాల నుండి కాలినడకన వెళ్లే శివ స్వాములకు వారి వెంట కాలినడకన శ్రీశైలం వెళుతున్న భక్తులకు నేటి నుండి శివరాత్రి వరకు ప్రతిరోజు ఉదయం సమయంలో పండ్లు,మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంత్రం పండ్లు,అల్పాహారం,త్రాగునీరు,ప్రధమ చికిత్స సేవలు ప్రత్యేకంగా ఓంనగర్ కాలనీ శ్రీదేవి డెంటల్ ఆసుపత్రి పక్కన ఏర్పాటు చేసిన శిబిరంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9010423434లో సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ

-ఇలాంటి కకృతి అధికారులను పట్టియడమే కరెక్టు

-అలంపూర్ ప్రజల్లో విమర్శ ఆత్మకంగా గుసగుసలు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 14:

శుక్రవారం రోజున అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డీ డీపీవో సూచన మేరకు 2లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ కి పుల్లూరు గ్రామ శివారులో ఓ వెంచర్ మేనేజర్ తో డీపీవో శ్యామ్ సుందర్ సూచనమేరకు రూ.2 లక్షల రూపాయలు తీసుకుంటుండగా ఏసిబి తన సిబ్బంది తో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న రు.డీపీవో కార్యాలయంలో సోదాలు చేస్తున్న ఏసీబీ,డీఎస్పీ అధికారులు.ఏసీబీకి దొరికిన అధికారులను బట్టి అనంతరం విమర్శ ఆత్మకంగా ప్రజలు మాట్లాడుతూ..ఇలాంటి నీచమైన కకృతి పడే అధికారులను ఇలాగే చేయాలి ఎందుకంటే వేలకు వేలు జీతాలు తీసుకుంటూ మళ్లీ ప్రజల నుంచి డబ్బులు ఇస్తేనే పని అయితది లేకపోతే లేదు అంటూ ప్రజలను ఏడుస్తున్న అధికారులకు ఈ విధంగా ఏసీబీ అధికారులకు పట్టియడము తప్పేమీ లేదు అంటున్నారు ప్రజలు.

# రైతులు అధిక దిగుబడి మొక్క జొన్న రకాలను వాడాలి





-శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుజాత

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి

మొక్కజొన్న పంటను పండించే రైతులు అధిక దిగుబడి ఇచ్చే రకాలను వాడాలని శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుజాత అన్నారు.శుక్రవారం పాలెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మొక్కజొన్న పరిశోధన రాజేందర్ నగర్ వారి నూతన మొక్కజొన్న ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా ఖానాపూర్ గ్రామంలో క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. సుజాత మాట్లాడుతూ ప్రధానంగా పత్తి పండించే రైతులు మొక్కజొన్న పంటలో అధిక దిగుబడి ఇచ్చే రకాలను వాడాలని,అదేవిధంగా సరైన సమయంలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అనేక లాభాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు,95 మంది రైతులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



జడ్చర్ల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలోని కారుకొండ గ్రామానికి చెందిన అల్ల సుస్మిత అనే 20 సంవత్సరాల యువతి గురువారం ఉదయం తెల్లవారు ఝామున నాలుగు గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్ళిపోయిందని ఆ యువతి తండ్రి కృష్ణారెడ్డి నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి అదృశ్యానికి ప్రేమ వ్యవహారమే కారణమై ఉండవచ్చునని భావిస్తున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం పూర్తి చేసిన ఆమె గత సంవత్సర కాలంగా చదువు మానివేసి ఇంట్లోనే నివసిస్తుండేది. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఎం.విక్రం తెలిపారు.

# నర్సరీలలో పండ్ల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి

-ఎంపీడీవో కోటేశ్వర్



నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి

నర్సరీలలో పండ్ల మొక్కలకు ప్రధాన్యత ఇవ్వాలని నాగర్ కర్నూల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోటేశ్వర్ అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన నర్సరీని ఎంపీడీవో కోటేశ్వర్ ఆకస్మికంగా తనకి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటికి 6 మొక్కలను అందించే విధంగా,ప్రజల డిమాండ్ ప్రకారం పండ్ల మొక్కలను నర్సరీలలో పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని,ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో వాటరింగ్ చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులను ఆదేశించారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంచాలి

-సిపిఎం నాయకురాలు గీత డిమాండ్

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పట్టణంలోని పేదలకు పంచాలని సిపిఎం జిల్లా నాయకురాలు కందికొండ గీతా డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఎం నాయకులతో కలిసి డబల్ బెడ్రూమ్ ఇండ్లను సందర్శించారు.ఈ సందర్భంగా కంది కొండ గీత మాట్లాడుతూ గత ప్రభుత్వం 5 కోట్ల ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన ఇండ్లు పెచ్చులుడుతూ అసాంఘిక కార్యకలాపాలుకు అడ్డగా మారాయని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మౌనం వీడి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.

# జిల్లా కేంద్రంలోని 2వ, వార్డులో విద్యుత్ స్తంభం ఏర్పాటు



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ, వార్డ్ సుభాష్ నగర్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్. కుచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.విద్యుత్ స్తంభాలు లేకపోవడం వల్ల గత కొన్నేళ్లుగా అనేక ఇబ్బందులు పడ్డామని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంతో ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరించారని, కాలనీవాసులు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశైలానికి 24 గంటలు అనుమతి



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి వెళ్లే పాదచారులకు,భక్తులకు ఈ నెల 19 నుండి మార్చి 1 వరకు అటవీ శాఖ చెక్ పోస్ట్ లలో 24 గంటలు అనుమతులను ఇస్తున్నట్లు శ్రీశైలం సబ్ DFO అబ్దుల్ ఘపూర్ ఒక ప్రకటనలో తెలిపారు.పాదయాత్రగా వచ్చే భక్తులకు అన్నీ ఏర్పాట్ల చేస్తున్నామని,భక్తులు అటవీ ప్రాంతంలో 2-లీటర్ల వాటర్ బాటిల్స్ తీసుకెళ్లవచ్చుని, ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్త కుండీలలో వేయాలని,సాధారణ రోజుల్లో రాత్రి 9 నుండి-ఉదయం 6 గంటల వరకు శ్రీశైలానికి రోడ్డు మార్గంలో అనుమతి ఉందని ఆయన తెలిపారు.

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల సర్వే ప్రజెంటేషన్ లో పాల్గొన్న

-కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనన ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల గణనా సర్వే లో భాగంగా గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు మరియు రాష్ట్ర మంత్రి వర్గం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్లు లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

# కొనగట్టు శివాలయం బ్రహ్మోత్సవాలు

- ఫిబ్రవరి 16,17,18 న శివయ్యకు పూజలు
- ఆలయ ధర్మకర్త, చైర్మన్ సున్నపు వసంతం

చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):



ఈ నెల 16 ఆదివారం మొదలు 18 వరకు శ్రీశ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్, ధర్మకర్త సున్నపు వసంతం తెలిపారు. ఆదివారం గణపతి పూజ, హోమం, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, శివునికి రుద్రాభిషేకం, భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చన, మంగళహారతులు, నిర్వహించబడుతుందని ప్రకటన విడుదల చేశారు. అన్నదాన, తీర్థ ప్రసాదాలు, అలాగే రాత్రి వివిధ గ్రామాల భజన మండలి భక్తులచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.17 సోమవారం పునః పూజ, రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, అమ్మవారికి సహస్ర పుష్పార్చన, రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, అన్నదానం, తీర్థ ప్రసాదాలు, కార్యక్రమాలు జరుగనున్నట్లు తెలిపారు. 18 మంగళవారం పునః పూజ, స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, భక్తులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, అన్నదానం, కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

కొనగట్టు ఆలయ చరిత్ర

సృష్టి, స్థితి, లయ కారకుడు శివుడు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం, శ్రీ కొనగట్టు క్షేత్రం చేవెళ్లలో చాలా పురాతనమైనది. పూర్వము ఈ స్థలంలో మునులు తపస్సు చేస్తుండేవారని ప్రతీతి. ఒకానొకనాడు శివభక్తుడైన సున్నపు వెంకటయ్యకు పరమశివుడు కలలో వచ్చి చేవెళ్ళ పట్టణానికి ఈశాన్యదిశలో ఉన్న కొనగట్టుపై నంది పాదాలు ఉన్నాయని, రెండు నంది పాదాలు కొనగట్టు క్షేత్రంపై ఉండగా మిగతా రెండు పాదాలు శ్రీశైల పర్వతంపై ఉన్నాయని చెప్పాడట. నంది పాదాలు ఉన్న రాతిబండపై (పీఠంపై) శివలింగాన్ని ప్రతిష్ఠ చేయమని సెలవిచ్చాడట. శ్రీశైల క్షేత్రానికి ఎంత విశిష్టత ఉందో ఈ కొనగట్టు క్షేత్రానికి అంతే



విశిష్టత ఉందని చెప్పాడట. దీంతో ఆ శివభక్తుడు ప్రొద్దునే లేచి స్నానం ఆచరించి కొనగట్టుపై నంది పాదాలు వెదకటం ప్రారంభించాడట. నంది పాదాలు వెతుకటంతో పెద్ద రాతిబండ నాలుగుమూలలు సమానంగా ఉన్న పీఠంపై నందిపాదాలు దర్శనమిచ్చాయట. దీంతో శివభక్తుడు తన స్నేహితులకు, గ్రామస్తులకు జరిగిన విషయమంత చెప్పాడట. అందరూ కలిసి కొనగట్టు క్షేత్రానికి వెళ్ళి అక్కడ జెండా పాతి శివలింగంను ప్రతిష్ఠించమని శివభక్తునికి చెప్పడంతో అందరి సహాయ సహకారాలతో ఆ పరమశివుడి విగ్రహాన్ని ప్రతిష్ఠింపచేశారని చరిత్ర చెపుతుంది. ఆనాటి నుండి నేటి వరకు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కోరిమొక్కిన భక్తులకు కొంగుబంగారమై కోర్కెలను తీర్చుతున్నాడని భక్తుల నమ్మకం.

అహ్లాద్లకర వాతావరణంలో శివాలయం.



మండల కేంద్రానికి అత్యంత సమీపంలో ఉంది. ఇక్కడ స్వామి అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు. కొనగట్టు ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో ఆలయ కమిటీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పచ్చని చెట్లతో చల్లని వాతావరణం నెలకొంది. ప్రతి సంవత్సరం కూడా పలు కొత్త నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి అలాగే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ విశేష కృషి చేస్తోంది. నూతనంగా గోశాలను కూడా ఏర్పాటు చేశారు. భవిష్యత్తు లో కూడా ఆలయ అభివృద్ధి మరింత భక్తుల సౌకర్యార్థం జరుగుతుందని ఆలయ ధర్మకర్త, చైర్మన్ సున్నపు వసంతం పేర్కొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి

శ్రీశ్రీశ్రీ హయత్ నగర్ రేణుక ఎల్లమ్మవిగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంఆలయ కమిటీ సభ్యులు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు.హయత్ నగర్మండల ఆఫీస్ ఆవరణలో కొలువై ఉన్న ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గత రెండు రోజులుగా ప్రారంభించారు.నేడు ఉదయం మండప పూజ హోమములు యంత్ర జపములు,రేపుఆదివారం తెల్లవారుజామున నుండి గర్ధన్యాసము యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన బలిహారన, పూర్ణాహుతి, సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.అనంతరం అన్న ప్రసాద వితరణకార్యక్రమంతో పాటు అమ్మవారికి బోనాలుసమర్పిస్తారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి,గౌరెల్లి గ్రామానికి చెందిన అశోక్ మాత కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలచేశారు.ముఖ్య సలహాదారులు కల్లెం శంకర్ రెడ్డి, సలహాదారులు ఉగాది ఎల్లప్ప, గౌరవాధ్యక్షులు పారంధా స్వామి,అధ్యక్షులు ఎర్ర రవి, ఉపాధ్యక్షులు జోరాల నాగభూషణం, ముత్యం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి దాసరమోని కృష్ణపిట్టల జంగయ్య, పంజరి నరసింహ, సతీష్, రవిబాబు, శ్రీనివాస్, కృష్ణ, శివకుమార్, సత్యనారాయణ,నాగరాజు, మార్కండేయ, మధు, కొమ్ము శ్రీధర్, సురేష్ యాదవ్, మహేందర్, వంజరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# మిస్సింగ్ కేసు నమోదు

**- బ్యాంకుకు వెళ్తున్నానని ఇంట్లోంచి వెళ్లి 4 రోజులైనా భర్త రాలేదని భార్య పిర్యాదు**

**చేవెళ్ల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):**



చేవెళ్ళ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. షాబాద్ మండలం ఏట్ల ఎర్రవల్లి వివరాలు గ్రామానికి చెందిన బోడ యాదయ్య తండ్రి జంగయ్య వయసు 48. ఫిబ్రవరి 10న తన భర్త జంగయ్య చేవెళ్ళలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో డబ్బులు తెస్తానని వెళ్తానని ఇంట్లో నుంచి వెళ్లి 4రోజులైనా తిరిగి రాలేరని చేవెళ్ళ పోలీస్ స్టేషన్ లో బోడ జయమ్మ (ఆశవర్కర్) పిర్యాదు చేశారు. విషయం చుట్టుపక్కల వారు బంధువుల దగ్గర ఆరా తీయగా ఎవరికి తెలియదని చెప్పినారు. ఇంటికి వస్తాడేమోనని రెండు రోజులుగా వేచి చూసి శుక్రవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపాలిటీ కమిషనర్ ను కలిసిన బిజెపి నాయకులు



**చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల మున్సిపాలిటీ కమిషనర్ పూర్ణచందర్ ను బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమిషనర్ ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,భార్గవ్ రెడ్డి, త్రినేత్ర ,ఆనంద్,ప్రకాష్, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్, రాఘవేందర్ రెడ్డి, సందీప్, జయసింహ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు చేతులమీదుగా మున్నూరు కాపు మహాసభ జీవితకాల సభ్యత్వం




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు చేతులమీదుగా మున్నూరు కాపు మహాసభ జీవితకాల సభ్యత్వం తీసుకున్న కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన ఉప్పు రామ కృష్ణ, సప్పిడి వెంకటేష్, సప్పిడి భాస్కర్, గోపాలదాస్ ఆనంద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 18 సంవత్స రాలు నిండిన మున్నూరు కాపులు అందరు కాచిగూడ లోని మహాసభ కార్యాలయంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో పుస్తె మెట్టెలు కన్వీనర్ దండు నరేందర్, ఈ సి మెంబెర్స్ - కటికం మహేష్ కుమార్, యుగ్గే శ్రీనివాస్ పటేల్, రామిని సందీప్ పటేల్ పాల్గొన్నారు

# పుల్వామా ఘటన వీర జవాన్లకు నివాళి



**- సుష్మ స్వరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిజెపి నాయకులు**

**చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):**

బిజెపి ఆధ్వర్యంలో చేవెళ్ళ మండల పార్టీ అధ్యక్షులు అత్తేల్లి అనంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు చేవెళ్ళలో నివాళి అర్పించారు. అనంతరం సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడే వీర జవాన్లను బలిగొన్న పుల్వామా ఘటన దురదృష్టకరం అన్నారు. ప్రత్యర్థి దేశం భరత్ ముందు నిలబడి తలబడలేక పుల్వామా దాడికి పిరికిపందల చర్య అన్నారు. వీర జవానులపై జరిగిన ఈ ఘటన మరువని చరిత్ర అన్నారు. విద్యార్థి సంఘం నాయకురాలుగా రాజకీయ ప్రస్థానం సాధించిన సుష్మ స్వరాజ్ శాసన సభ్యురాలుగా ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా దేశ ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అత్తిలి అనంత్ రెడ్డి, అడ్డేట్ల శ్రీనివాస్ వెంకట్ రామ్ రెడ్డి, బురాన్ విట్టాలయ్య అశోక్, శ్రీకాంత్ రెడ్డి, అల్లాడ అభిషేక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,బల్ రెడ్డి, కృష్ణ, సందీప్ జగదీశ్వర్ రెడ్డి,భార్గవ్ రెడ్డి, త్రినేత్ర ,ఆనంద్,ప్రకాష్, చంద్రశేఖర్ రెడ్డి,గోవర్ధన్, రాఘవేందర్ రెడ్డి, సందీప్, జయసింహ రెడ్డి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# 6 గ్యారంటీలో అమలు కోసం చలో హైదరాబాద్

**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ చేవెళ్ళ డివిజన్ నాయకులు కే జైపాల్**

**చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):**

ఫిబ్రవరి 20వ తారీఖున హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ చేవెళ్ళ డివిజన్ నాయకులు కే జైపాల్ పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో గ్యారంటీల అమలు కోసం ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందుకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు కే జైపాల్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. హామీల పరిష్కారంకై 20వ తారీకున తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది. ఇందిరమ్మ ఇండ్లు,లక్ష ఉద్యోగాలు,2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా పెంపు,ఆసరా పెన్షన్ల



పెంపు, పోడు భూములకు పట్టాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, యువ వికాసం, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు తదితర అనేక హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు. కావున ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, మహేందర్, సుదర్శన్, కృష్ణ పాల్గొన్నారు.

# వాటరింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14.**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో శానిటేషన్, పార్క్ లో నిర్వహణ, వాటరింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ కాలనీ లోని పార్క్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత పార్కు ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, పట్టణంలో పార్కు లను అభివృద్ధి పరచాలని, పిల్లలు ఆదుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పార్క్ లలో మొక్కలు నాటి సంరాక్షించాలని, గతంలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని తెలిపారు. పార్కుల అభివృద్ధికి ఆయా వార్డుల్లోని వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ ల సహకారం తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు పార్కుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, షేడ్ కోసం గ్రీన్ నెట్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ రోజు వారీ నిర్వహించాలని, పట్టణంలో చెత్త కుప్పలు కనబడుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని సుందరంగా ఉంచే విధంగా ప్రణాలికలు తయారు చేయాలని అన్నారు. మోడల్ పార్కు లను తయారు చేయాలని, పార్కు ల వద్ద విద్యుత్ బల్బ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో మున్సిపల్ ద్వారా



చేపడుతున్న శానిటేషన్ పనులు, వాటరింగ్, పార్కుల అభివృద్ధి పనుల వివరాలు రోజు వారీ సమర్పించాలని తెలిపారు. అనంతరం పార్క్ లో కలెక్టర్ మొక్కను నాటి, నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.





**-రెంజల్ లో పోలింగ్ కేంద్రాల పరిశీలన**

**రెంజల్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):**

నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎం కు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రావణ్ కుమార్,ఆర్ ఐ రవి కుమార్ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం..పోషణ పట్ల మహిళలందరిని చైతన్యం చేయాలి





**-డి ఆర్ డి ఓ సయ గౌడ్**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**



జిల్లాలో గల మహిళా సంఘా సభ్యులకు ఆరోగ్యం..పిల్లల పోషణ,పరిసరాలు పరిశుభ్రత,పారిశుధ్యం,రక్తహీనత, సమతుల ఆహారం తీసుకునేలా ,గర్భవతిగా తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించాలని apms,సీసీ లకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కోరారు.స్థానిక కలెక్టర్ కార్యాలయం లో గల సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు, ఆదాయం పెరిగిన దానికి తగిన విధంగా ఖర్చులు పెరిగినా విధంగా జీవన శైలి లో మార్పులు ,మంచి ఆహారపు అలవాట్లు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ,మంచి ఆహారపు అలవాట్లు జీవన ప్రమాణాలను పెంచుతాయి అని,ఆరోగ్యమే మహాభాగ్యం గా మహిళలందరూ జీవించాలని కోరారు.ఈ శిక్షణ కార్యక్రమాల్లో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ ,రిసోర్స్ పర్సన్ లు గా Dpm సాయిలు,శ్రీనివాస్ apms సరోజినీ,గంగాధర్ రాజేందర్ అన్ని మండలాలు ఏపీఎం లు,సీసీ లు తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన అబ్బోల్ల శ్రీకాంత్.

**-కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ యువ నాయకుడు.**



**రెంజల్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు అబ్బోళ్ల శ్రీకాంత్ శుక్రవారం రోజున బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్లోని తన సొంత స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అబ్బోళ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోని పార్టీ బలోపితానికి అహర్నిశలు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ హోదా నియోజకవర్గ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు గైని కిరణ్,సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో.

**రెంజల్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను శుక్రవారం రోజున స్థానిక ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆఫీసు రూమ్ లోని రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలలోని వంట సామాగ్రిని ఎప్పటికప్పుడు ఉప్పు నీటితో కడిగి శుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. అలాగే మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. తప్పనిసరిగా పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేనియెడల చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో.



**రెంజల్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను శుక్రవారం రోజున స్థానిక ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆఫీసు రూమ్ లోని రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలలోని వంట సామాగ్రిని ఎప్పటికప్పుడు ఉప్పు నీటితో కడిగి శుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలియజేశారు. అలాగే మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. తప్పనిసరిగా పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని లేనియెడల చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

-శివ్వంపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:** నిరుపేద కుటుంబానికి చెందిన వధువు వివాహానికి గాను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి, పుస్తె మెట్టెలు గురువారం నాడు బహుకరించడం జరిగింది.మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన పట్నం లక్ష్మి నర్సింలు,దంపతుల కూతురు దీపిక వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా వధువు దీపిక కుటుంబ సభ్యులు రఘువీరారెడ్డి,కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు పెద్దపులి రవి,చిన్న గొట్టిముక్కుల బూత్ అధ్యక్షులు భూమి రావు,రమేష్,తదితరులు పాల్గొన్నారు.ఎ

## వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన

-మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:** శివ్వంపేట మండలం భీమ్లా తండా గ్రామ పంచాయతీ చెందిన గుగులోత్ జంకు,దేవుల కూతురు రాజేశ్వరి, వివాహానికి మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చేన్ననాయక్,మాజీ సర్పంచ్ కాట్రోత్ లక్ష్మణ్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నరేష్ నాయక్,దేవేందర్ నాయక్,సురేష్ నాయక్,సేవాగ్,బాల్య నాయక్ భూగ్య,రాజేందర్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కిడ్స్ అండ్ ఉమెన్స్ వేర్ ప్రారంభం

**పరిగి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణము గంజ్ రోడ్ లో ఎస్బిఐ బ్యాంకు కు ఎదురుగా నైస్ కిడ్స్ అండ్ ఉమెన్స్ వేర్ ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మెహముద్ అలి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని మీర్ మెహముద్ అలి తో పాటు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి, సీనియర్ పాత్రికేయులు మీర్ యూసుఫ్ అలికి శాలువా పూల మాలలతో సన్మానించారు. అనంతరం షాపు యజమాని కి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీంకు క్యాష్ రివార్డ్





-ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా క్యాష్ వార్డు అందుకున్న

-నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న,

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న రూ.20లక్షల విలువైన గంజాయిని పట్టుకున్న నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీంను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలహాన్ రెడ్డి అభినందించి క్యాష్ రివార్డును అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని డైరెక్ట రేట్ కార్యాలయంలో నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్నతోపాటు టీముకు రూ.30వేల క్యాష్ రివార్డును కమలహాసన్ రెడ్డి అందజేశారు. అందులో రూ.10వేల క్యాష్ రివార్డును సీఐ స్వప్నకు, రూ.20వేల క్యాష్ రివార్డును ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు అందజేశారు. ఈనెల 11న బాన్సువాడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంసాగర్ వద్ద 91 కిలోల గంజాయిని పట్టుకున్నందుకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు క్యాష్ రివార్డుతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషీ, నిజామాబాద్ డీసీ సోమిరెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్ టీం పాల్గొన్నారు.

# ఇనుప కిటికీ మీద పడి నాలుగేళ్ల చిన్నారి మృతి

**పరిగి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** గృహ నిర్మాణ కూలి పనికి మహిళ తన నాలుగేళ్ల కూతురు ను వెంట తీసుకొని వెళ్లగా ప్రమాదవశాత్తు ఇనుప కిటికీ చిన్నారి మీద పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం పరిగి పట్టణంలో జరిగింది. వికారాబాద్ జిల్లా దోమ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నసావత్ హన్మంతు తన భార్య కొడుకు కూతురుతో కలిసి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కూలి పని మీద అతని భార్య చాందీబాయి పరిగి పట్టణము లోని బాలాజీ నగర్ లో గృహ నిర్మాణ పని కొరకు తన నాలుగేళ్ల కూతురు అమూల్య అలియాస్ సోనా ను వెంట తీసుకుని వెళ్ళింది. మధ్యాహ్న 3 గంటల ప్రాంతంలో చిన్నారి ఆడుకుంటూ గోడకు నిలబెట్టి వున్న ఇనుప కిటికీ లాగడంతో బరువుగా వున్న కిటికీ చిన్నారి పై పడడంతో తలకు చాతీ భాగంలో తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. ఇది గమనించిన చిన్నారి తల్లి వెంటనే తన భర్త కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి చికిత్స కొరకు ఆసుపత్రి కి తీసుకొని వెళ్ళింది. గాయపడిన చిన్నారి ని డాక్టర్లు పరీక్షించి అప్పటికే చిన్నారి అమూల్య అలియాస్ సోనా మృతి చెందిందని తెలిపారు. తన కూతురు ప్రమాదవశాత్తు గాయపడి మరణించిందని దీనిపై ఎటువంటి అనుమానం లేదని నసావత్ హన్మంతు పోలీసులకు ఇచ్చిన తన ఫిర్యాదులో తెలిపాడు.



# అంగరంగ వైభవంగా బండలేల్లా మ్మ జాతర మహోత్సవం :

-మూడు రోజులపాటు కొనసాగే బండల ఎల్లమ్మ జాతర :

**కోడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్:** కోడంగల్ మండల కేంద్రంలో హైదరాబాదు రోడ్డులో స్వయంభుగా వెలసిన బండల ఎల్లమ్మ తల్లి భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతోంది . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బండల ఎల్లమ్మ తల్లి మూడు రోజుల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. మూడు రోజుల జాతర లో భాగంగా శుక్రవారం షిడే మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు . అమ్మవారి దినమైన శుక్రవారం కావడంతో ముత్తైదవలు బోనాలు ఎత్తుకొని అమ్మవారి నామస్మరణ చేసుకుంటూ డప్పు వాయిద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. జాతరలో రకరకాల తినుబండారాలు , రకరకాల ఆట బొమ్మలు, ఆడుకునే వారికోసం సర్కస్లు తో పాటు విద్యుత్ దీపాల అలంకరణ తో అధ్యంతం జాతర వేడుక అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. జాతరకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ ధర్మకర్త పోలీస్ పటేల్ స్వర్గీయ వెంకట్ రెడ్డి కుమారులు అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తూ ఏర్పాట్లు చేశారు. జాతర మహోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి , ఎస్ఐ సత్యనారాయణ లు తమ సిబ్బందితో పటిష్ట ఏర్పాటు చేశారు. జాతర మహోత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులు బండ ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .







# పుల్వామా అమర జవాన్లకు కొవ్వొత్తుల తో నివాళులు



నాగిరెడ్డిపేట్ ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):

దేశ సేవలో ప్రాణాలను అర్పించిన జవాన్ల ధైర్యాన్ని దేశం గర్వంగా గుర్తుంచుకుంటుంది.వారు తమ దేశం కోసం పోరాడిన ధైర్యం మరియు పరాక్రమం ఎప్పటికీ మన జ్ఞాపకాలలో నిలిచి ఉంటాయి. ఈ ధైర్యవంతులైన హృదయుల స్ఫూర్తిని స్మరించుకొని పుల్వామా లో బాంబు దాడిలో అమరులైన వీర జవాన్లు ను స్మరిస్తూ మండలంలోని అక్కంపల్లి గ్రామంలో యువకులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించి నివాళు లర్పించారు.

## మొక్కలు నాటిన బి ఆర్ఎస్ నాయకులు



రామారెడ్డి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)

కేసీఆర్ జన్మదినం సందర్భంగా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ జెడ్పీటిసి పడిగె ల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. బి ఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా మొక్కలు నాటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడిల దత్తు,పడిగల విట్టల్ రావు, కిషన్ రావు, రమేష్, మోహన్ రావు, రాజయ్యలు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్ సంస్థ

**-విద్యార్థులకు బ్యాగులు నోటు పుస్తకాలు అందజేత**



బషీరాబాద్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో శుక్రవారం రోజు స్నేహితులందరూ కలిసి హెల్పింగ్ హ్యాండ్ అనే సంస్థను ఏర్పాటు చేసి నిరుపేద కలిగినటువంటి ప్రతిభ కలిగినటువంటి విద్యార్థులకు సహాయం చేయాలని స్నేహితులందరూ ఒక్కటైట్కు ప్రతి నెల ఇద్దరు విద్యార్థులకు నోటు పుస్తకాలు బ్యాగులు బాటిల్స్ ఇస్తున్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్నారు ఇప్పటివరకు సుమారుగా 90 మంది విద్యార్థులకు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో హీరో నాయక్ హెచ్ఎం, మోహన్ నాగరాజ్ టీచర్ దివాకర్ అమర్ హేమంత్ రాజు నవీన్ సురేష్ జలంధర్ పారు శ్రీకాంత్ రవి గంగు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చేవారికి నాణ్యమైన వైద్యం అందించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి పాల్వన్ కుమార్**



రాయపోల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి.

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రోగులకు అందించే వైద్య సేవలలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. పాల్వాన్ కుమార్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకాస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును రికార్డుల ద్వారా తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలలోని ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్ష నమూనాలను రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ గదిలో ఉన్న మందులను ఈ ఔషధ రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెంచాలని, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. తెలంగాణ హబ్ కు రక్త నమూనాలను అధిక సంఖ్యలో పంపించాలన్నారు. డెలివరీ క్యాలెండర్ అంచనా తేదీ తయారు చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అయ్యేవిదంగా ప్లానింగ్ చేసుకోవాలని ప్రజలకు ఎప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రేవతి, వైద్యాధికారులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ కిరణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామాలో అమరులైన వీర జవాన్లకు 910 ఫీట్ల జాతీయ జెండాతో నివాళులు అర్పించిన ఏబీవీపీ



జడ్చర్ల : ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)



పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు రాజాపూర్ మండల ఏబీవీపీ శాఖ 110 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించింది. పుల్వామా దాడిలో వీరా మరణం పొందిన సి ఆర్ పి ఎఫ్ జవాన్లను గుర్తుచేసుకుంటు మండలం లోని అన్ని పాఠశాల విద్యార్థులతో 910ఫిట్ల భారీ జాతీయ జెండాతో ఏబీవీపీ శాఖ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్ ఆర్మీ జవాన్లు జాతీయ జెండాతో ప్రారంభించారు. ర్యాలీని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి మండలం లోని పుర విధుల గుండా దేశ భక్తి నిన్నదాలతో సాగింది. తదనంతరం పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహిచడం నిర్వహించారు. పుల్వామా సైనికులకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. తిరంగా జెండాకు సహకరించిన ఆర్మీ వాళ్లను సన్మానించి బహుమతులుఅందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ యూనియన్ రాజాపూర్ మండల్ అధ్యక్షులు నరేందర్ ఎయిర్ ఫోర్స్,ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీను ,ప్రస్తుతం సి ఐ మాధవ చారి సిఆర్పిఎఫ్ గిరిధర్ రెడ్డి, నరసింహా, వెంకటయ్య, బాలకృష్ణ, రమేష్,ఆంజనేయులు, వెంకట్, తోపాటు ఏబీవీపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ శివాజీ అనే వ్యక్తి కి లతా అనే మహిళతో గత పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి ఇద్దరు సంతానం.బ్రతుకుతెరువు నిమిత్తం9 నెలల క్రితం తమ ఇద్దరు పిల్లలతో హయత్ నగర్ లోని కట్ట మైసమ్మ కాలనీకి వచ్చి నివసిస్తున్నారు. శివాజీ డ్రైవర్ గా పనిచేస్తుండగా అతని భార్య లత ఇండ్లలో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల శివాజీకి ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై కుటుంబ పోషణ భారంగా మారడంతో తీవ్ర మనస్థాపానికి గురై గురువారం రాత్రి పురుగుల మందు సేవించాడు.ఈ విషయాన్నిఅతని భార్య గమనించి108కు ఫోన్ చేయగా చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. చికిత్స పొందుతూశుక్రవారం శివాజీ ఆసుపత్రిలోనికన్నుమూశాడు, మృతుడు శివాజీ భార్యఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.